

# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:32 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | సోమవారం ,సెప్టెంబర్,28, 2026 | పేజీలు:12 | వెల:10రూ/-

## RRC దక్షిణ రైల్వేలో ఉద్యోగాలు.. అక్టోబర్ 18 వరకు దరఖాస్తుకు అవకాశం!

దక్షిణ రైల్వేలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. RRC, దక్షిణ రైల్వే ఆధ్వర్యంలో 2026--27 సంవత్సరానికి స్పోర్ట్స్ అండ్ గైడ్స్ కోటాలో లెవెల్-1, లెవెల్-2 పోస్టులను భర్తీ చేయనున్నారు. మొత్తం 17 ఖాళీలు ఉన్నాయి. అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 18, 2026లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి..చెన్నైలోని రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్ , దక్షిణ రైల్వే పరిధిలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. 2026--27 సంవత్సరానికి దక్షిణ రైల్వే, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ లోని లెవెల్-1, లెవెల్-2 పోస్టులను 'భారత్ స్పోర్ట్స్ & గైడ్స్' కోటా కింద భర్తీ చేయనుంది.




2లో..

## అక్టోబరు 12 నుంచి తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

తిరుమల:
శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబరు 12 నుంచి 20వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. చాంద్రమానం ప్రకారం మూడేళ్లకోసారి అధికమాసం వస్తుంది. ఇలావచ్చిన సందర్భాల్లో కన్యామాసం(భాద్రపదం)లో వార్షిక బ్రహ్మోత్సవాలు, దసరా నవరాత్రుల్లో (ఆశ్వయుజం) నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, పెద్ద రథం, ధ్వజావరోహణం ఉండవు. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి వాహనసేవ 7 నుంచి 9 గంటల వరకు జరుగుతుంది.



2లో..




2 లో

# ప్రపంచ టూరిజం హబ్‌గా తెలంగాణ!

- » తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- » పెట్టుబడుల కోసం టూరిజం పాలసీ 2025--30
- » రామప్ప, యాదాద్రి, వరంగల్, మేడారం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- » ఎకో, టెంపుల్, మెడికల్, హెరిటేజ్ టూరిజానికి ప్రోత్సాహం
- » అడ్వెంచర్ టూరిజం, క్యారవాన్ పార్కులకు పెట్టుబడుల ఆహ్వానం
- » పర్యాటక రంగంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు

వరల్డ్ టూరిజం డే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, దేవాలయాలు, కోటలు, జలపాతాలు, అడవులు, వన్యప్రాణి ప్రాంతాలు, జానపద కళలు, పండుగలను ప్రపంచ పర్యాటక పటంలో మరింతగా పరిచయం చేయాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. రామప్ప, వరంగల్, యాదాద్రి, భద్రాద్రి, అలంపూర్, మేడారం, హైదరాబాద్ హెరిటేజ్ ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. టూరిజం పాలసీ 2025-30 ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తూ ఎకో, టెంపుల్, మెడికల్, హెరిటేజ్, అడ్వెంచర్ టూరిజాన్ని ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు.

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు, రాష్ట్రాన్ని సందర్శిస్తున్న దేశ, విదేశీ పర్యాటకులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలోని సహజ, సాంస్కృతిక, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రత్యేకతలను ప్రపంచానికి మరింతగా పరిచయం చేయడంతో పాటు రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణకు అనేక రకాల పర్యాటక ఆకర్షణలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# సీఎం చంద్రబాబును కలిసిన రాధాకృష్ణ రావి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మధ్య ప్రాచ్య, దూర ప్రాచ్య దేశాల ప్రత్యేక ప్రతినిధిగా బాధ్యతలు స్వీకరించిన రాధాకృష్ణ రావి.. తొలిసారిగా ముఖ్యమంత్రి చంద్రబాబు ని కలిశారు. రాష్ట్రంలో పెట్టుబడులను ప్రోత్సహించడం, పెట్టుబడిదారులతో నిరంతరం సమన్వయం చేయడం, పెట్టుబడుల పురోగతిని పర్యవేక్షించడం కోసం గల్ఫ్ ప్రాంతంలో AP Economic Development Board (EDB) శాశ్వత కార్యాలయాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రిని కోరినట్టు రాధాకృష్ణ తెలిపారు.

గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాల కోసం వెళ్లే ఏపీ వాసులకు ్రాతీవ-ణవజూ్ఖతీబతీవ జశీబఅంవశ్రీశ్రీఅఅస్త్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని, దీని ద్వారా ఉద్యోగ ఒప్పందాలు, వేతనాలు, వీసా నిబంధనలు, స్థానిక చట్టాలు, భద్రతా జాగ్రత్తలు, హక్కులు.. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన సహాయ వ్యవస్థలపై అవగాహన కల్పించవచ్చన్నారు. ఈ ప్రతిపాదనలపై సీఎం సానుకూలంగా స్పందించారని రాధాకృష్ణ వెల్లడించారు.



## తెలంగాణ సైబర్ క్రైమ్ చరిత్రలో రికార్డు.. రూ.14 కోట్లు పోగొట్టుకున్న డాక్టర్

సోమాజిగూడకు చెందిన విశ్రాంత ఐఏఎస్ అధికారికి ఏఐ ఆధారిత మ్యూచువల్ ఫండ్స్, ఐపీఓ పెట్టుబడుల పెడితే అధిక లాభాలు ఆర్జించవచ్చని సైబర్ నేరస్తులు ఆశ చూపించడంతో ధని సెక్యూరిటీస్ అనే నకిలీ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ ద్వారా రూ.3.37 కోట్లు పెట్టుబడులు పెట్టి ఆయన మోసపోయారు.

2 లో




## ఆర్‌టీఐ మినహాయింపు ఉత్తర్వులు వెనక్కి

- శాంతిభద్రతల విభాగంపై నిర్ణయం రద్దు
- ప్రతిపక్షాలు, ప్రజా సంఘాల తీవ్ర వ్యతిరేకత
- పారదర్శకతపై పెద్ద ఎత్తున విమర్శలు
- గంటల్లోనే నిర్ణయాన్ని మార్చిన ప్రభుత్వం




2 లో

## రూ.442 కోట్ల ఆస్తులు అటాచ్

- » మొత్తం జప్తు రూ.2,800 కోట్లు
- » ఎఫ్‌డీలు, భవనాలు, విల్లాలు, ఫ్లాట్లు సీజ్
- » మనీలాండరింగ్‌పై ఈడీ చర్యలు
- » బాట్లతో మోసాలకు పాల్పడ్డారన్న ఆరోపణ

దిల్లీ:
ఆన్‌లైన్ గేమింగ్ మోసాల ఆరోపణలు ఎదుర్కొంటున్న 'గేమ్స్ క్రాఫ్ట్', సంస్థకు భారీ షాక్ తగిలింది. ఇది వరకే రూ.2,400 కోట్లకుపైగా ఆస్తుల్ని జప్తు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ .. తాజాగా మరో రూ.442 కోట్ల విలువైన ఆస్తుల్ని అటాచ్ చేసింది. సంస్థకు చెందిన ఫిక్స్‌డ్ డిపాజిట్లు, వాణిజ్య భవనాలు, విల్లాలు, నివాససముదాయాలు, గ్రేమ్ క్రాఫ్ట్ టెక్నాలజీస్ యజమానుల పేరిట ఉన్న స్థిర, చరాస్థులు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. మనీలాండరింగ్ చట్టం కింద ఆస్తుల్ని అటాచ్ చేస్తున్నట్లు ఆదివారం ఈడీ నోటీసులు పంపింది. ఇప్పటి వరకు గేమ్ క్రాఫ్ట్ సంస్థకు చెందిన రూ.2,800 కోట్లకు పైగా విలువైన ఆస్తుల్ని ఈడీ జప్తు చేసింది.గేమ్ క్రాఫ్ట్, రమ్మీ టైమ్ టెక్నాలజీస్ సంస్థలు.. రమ్మీ కల్చర్, రమ్మీ ప్రైమ్, ప్లేషిప్ తదితర మొబైల్ యాప్‌లను అభివృద్ధి చేసి, వాటి ద్వారా ఆన్‌లైన్ రియల్ మనీ గేమ్స్ నిర్వహిస్తున్నట్లు ఈడీ ఆరోపిస్తోంది.

## బీఆర్‌ఎస్‌పై ప్రజలకు ప్రేమ తగ్గలేదన్న కేటీఆర్

- » రెండేళ్లలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని ధీమా
- » కాంగ్రెస్ పాలనపై తీవ్ర విమర్శలు
- » సిరిసిల్ల అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- » నేతన్నల బకాయిలు, యార్న్ సబ్సిడీపై ప్రశ్నలు
- » భూముల రికవరీ వివరాలు వెల్లడించాలని డిమాండ్

హైదరాబాద్:
బీఆర్ఎస్ కు అధికారం మాత్రమే పోయిందని.. పార్టీ పట్ల ప్రజలకు ఉన్న ప్రేమ ఇంకా తగ్గలేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.



2లో..




## మొబైల్ యూజర్లకు గుడ్ న్యూస్.. ఇక 28 కాదు 30 రోజుల ప్రీపెయిడ్ వ్యాలిడిటీ!

గుడ్ న్యూస్ మొబైల్ యూజర్స్.. మొబైల్ ప్రీపెయిడ్ వ్యాలిడిటీని పెంచుతూ ట్రాయ్ కీలక నిర్ణయం తీసుకుంది. టెలికం సంస్థలన్నీ ప్రీపెయిడ్ వ్యాలిడిటిని 28 రోజుల నుంచి 30 రోజులకు పెంచాలని ఆదేశాలు జారీ చేసింది. పెరిగిన వ్యాలిడిటీ అక్టోబర్ 22 నుంచి అమలు చేయాలని జియో, ఎయిర్ టట?, వీఐ తదితర టెలికం సంస్థలకు ఆదేశించింది.

మిగతాద్ది 2 లో




## తెలంగాణలో మరో 41 కొత్త బార్లు.. హైదరాబాద్‌లోనే 14, వచ్చే నెల 12 వరకు దరఖాస్తులు

తెలంగాణలో కొత్త బార్ లైసెన్సుల జారీకి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 41 కొత్త 2బీ బార్ లైసెన్సులకు ఎక్సైజ్ శాఖ దరఖాస్తులు ఆహ్వానించింది.

2 లో



# పెండింగ్ యూఎల్‌సీ దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం నిర్ణయం

అర్హత ఉన్న కేసుల్లో నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని ఆదేశించింది. యూఎల్‌సీ భూములపై 2016లో జీవో జారీ చేసినా గత ప్రభుత్వం అమలు చేయలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 22–ఏ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. 22ఏ సమస్యలపై ఇప్పటికే 3 కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. జీవో 118, 76కు అనుగుణంగా ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. 22ఏలో ఉన్నా అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతిచ్చినట్లు తెలిపారు. మిగిలిన సమస్యలకూ ఫాస్ట్‌ట్రాక్‌లో పరిష్కారం చూపిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# రూ.442 కోట్ల ఆస్తులు అటాచ్

మొదటిపేజీ తరువాయి
తద్వారా మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఈడీ వాదన. ఆయా యాప్‌లను వినియోగిస్తున్న వారి సంఖ్య దేశ వ్యాప్తంగా 3 కోట్లకు పైబడే ఉంటుందని చెబుతోంది. ఈ యాప్‌లను వినియోగించి డబ్బు పోగొట్టుకున్న వారిలో ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకకు చెందిన వారు కూడా ఉన్నట్లు తెలిపింది. ఆయా యాప్‌లను అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నట్లు వినియోగదారులను గ్రేమ్ క్రాఫ్ట్ నమ్మించిందని, అయితే, వారికి తెలియకుండా ప్రత్యేక అల్గారిథమ్‌తో పని చేసే బాట్‌లను వినియోగించడంతో.. ఆన్‌లైన్ గేమ్స్ ఆడినవారు పెద్ద మొత్తంలో కోల్పోయారని ఈడీ చెబుతోంది. తద్వారా గేమ్ క్రాఫ్ట్, రమ్మీ టైమ్‌కు భారీగా ఆదాయం వచ్చినట్లు ఆరోపించింది.

# సీఎం విజయ్ యూటర్న్.. గంటల్లోనే వెనక్కి తగ్గిన సర్కార్!

మొదటిపేజీ తరువాయి
సమాచార హక్కు చట్టం పరిధిలోకి శాంతిభద్రతల విభాగాన్ని తీసుకురాకుండా మినహాయింపునిస్తూ తమిళనాడు ప్రభుత్వం జారీ చేసిన వివాదాస్పద ఉత్తర్వులు తీవ్ర దుమారం రేపాయి. ప్రజా సంఘాలు, ప్రతిపక్షాల నుంచి పెద్ద ఎత్తున సీఎం విజయ్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఈ క్రమంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది.

రాష్ట్రంలోని పబ్లిక్,శాంతిభద్రతల విభాగాన్ని ఆర్‌టీఐ చట్టం పరిధి నుంచి మినహాయిస్తూ ప్రభుత్వం ముందుగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే పోలీసు కస్టడీ మరణాలు, సామాజిక ఘర్షణలు, నిరసనలు, పోలీసు కాల్పులు వంటి సున్నితమైన అంశాలకు సంబంధించిన రికార్డులను పౌరులు ఆర్‌టీఐ ద్వారా అడిగి తెలుసుకునే అవకాశం కోల్పోతారు.

దీనివల్ల ప్రభుత్వ పాలనలో పారదర్శకత లోపిస్తుందని, ప్రజాస్వామ్య హక్కులకు విఘాతమని రాజకీయ పార్టీలు, హక్కుల సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రజాగ్రహం,తీవ్ర విమర్శల నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం.. వివాదం ముదరకముందే ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ వివాదానికి తాత్కాలికంగా తెరపడింది.

## మేడిగడ్డ బ్యారేజ్ కు భారీగా వరద..

# 85 గేట్లు ఎత్తివేత

జయశంకర్ భూపాలపల్లి జిల్లా: మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కు వరద ఉధృతి భారీగా పెరుగుతుంది. ఇప్పటికే అధికారులు 85 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాలకు బ్యారేజ్ కు వరద తాకిడి అంతకంతకూ పెరుగుతోంది. ఉన్నతాధికారుల సూచనల మేరకు ఇప్పటికే బ్యారేజ్ లో పూర్తిగా 85 రేడియల్ గేట్లను అధికారులు ఎత్తి ఉంచారు.

ఆ గేట్ల నుంచి గోదావరి జలాలు దిగువకు వెళ్తున్నాయి. ఇన్ ఫ్లో,ఔట్ ఫ్లో 1,01,530 క్యూసెక్కులు. భారీగా పెరుగుతున్న వరద ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకుని ముంపు గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. పరివాహక ప్రాంతాల ప్రజలు ఎవరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో అధికారిక సూచనలు పాటించాలని హెచ్చరించారు.

ఇదిలా ఉంటే.. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ (రీహాబిలిటేషన్) పనులను నవంబర్ రెండో వారంలో ప్రారంభిస్తామని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

2027 వర్షాకాలం ప్రారంభానికి ముందే ఈ మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులన్నింటినీ పూర్తి చేస్తామని తెల్పిచెప్పారు. మూడు బ్యారేజీల భద్రత, కార్యాచరణ సామర్థ్యాన్ని పునరుద్ధరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డిజైన్లను ఖరారు చేసిందని మంత్రి ఇప్పటికే వెల్లడించారు.

## వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ

# ప్రధాని కాబోతున్నారు

మొదటిపేజీ తరువాయి
తెల్ల రేషన్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికీ నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. గతంలో నాణ్యత లేని దొడ్డు బియ్యం అందించేవారని, వాటిని ప్రజలు వినియోగించుకోకుండా అమ్ముకునే పరిస్థితి ఉండేదని ఆయన పేర్కొన్నారు.నిరుపేదల కోసం తమ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని మంత్రి అన్నారు. అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తున్నామని తెలిపారు. తెల్ల రేషన్ కార్డులు అందించే కార్యక్రమం తనకు అత్యంత సంతృప్తిని కలిగించే కార్యక్రమాల్లో ఒకటని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు కోటి 6 లక్షల రేషన్ కార్డులు అందించామని, వాటి ద్వారా సుమారు 3 కోట్ల మంది ప్రజలు సన్నబియ్యం పొందుతున్నారని మంత్రి తెలిపారు. సూర్యాపేట జిల్లాలో 3 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు అందించామని వెల్లడించారు.

# అక్టోబరు 12 నుంచి తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

మొదటిపేజీ తరువాయి
గరుడవాహనసేవ రాత్రి 6.30 నుంచి 11.30 గంటల వరకు జరుగుతుంది.

వాహన సేవల వివరాలు..

- అక్టోబరు 11- అంకురార్పణం రాత్రి 7 నుంచి 9 గంటల వరకు
- అక్టోబరు 12 - బంగారు తిరుచ్చి ఉత్సవం ఉదయం 9 గంటలకు
- పెద్దశేష వాహనం - రాత్రి 7 గంటలకు
- అక్టోబరు 13 - చిన్నశేష వాహనం ఉదయం 8 గంటలకు
- హంస వాహనం - రాత్రి 7 గంటలకు
- అక్టోబరు 14 - సింహ వాహనం ఉదయం 8 గంటలకు
- ముత్యపుపందిరి వాహనం - రాత్రి 7 గంటలకు
- అక్టోబరు 15 - కల్పవృక్ష వాహనం ఉదయం 8 గంటలకు
- సర్వభూపాల వాహనం - రాత్రి 7 గంటలకు
- అక్టోబరు 16 - మోహినీ అవతారం ఉదయం 8 గంటలకు
- గరుడ వాహనం - సాయంత్రం 6.30 గంటలకు
- అక్టోబరు 17 - హనుమంత వాహనం ఉదయం 8 గంటలకు
- పుష్పక విమానం - సాయంత్రం 4 గంటలకు
- గజ వాహనం - రాత్రి 7 గంటలకు
- అక్టోబరు 18 - సూర్యప్రభ వాహనం ఉదయం 8 గంటలకు
- చంద్రప్రభ వాహనం - రాత్రి 7 గంటలకు
- అక్టోబరు 19 - స్వర్ణరథం ఉదయం 7 గంటలకు
- అశ్వ వాహనం - రాత్రి 7 గంటలకు
- అక్టోబరు 20 - చక్రస్నానం ఉదయం 6 గంటలకు

# తెలంగాణ సైబర్ క్రైమ్ చరిత్రలో రికార్డు.. రూ.14 కోట్లు పోగొట్టుకున్న డాక్టర్

మొదటిపేజీ తరువాయి
ఇఖ్తికనర్‌కు చెందిన హైకోర్టు అడ్వొకేట్‌కు ఓ డేటింగ్ యాప్‌లో దిశా పరిచయమైంది. ఆయన వ్యక్తిగత ఫొటోలు, వివరాలను సేకరించి అడిగినంత సొమ్ము ఇవ్వకపోతే పర్సనల్ చాట్, ఫొటోలను సోషల్ మీడియాలో పెడతామని, కుటుంబ సభ్యులకు చూపిస్తామనడంతో బాధితుడు రూ.5 కోట్లు సమర్పించుకున్నారు.

ఎర్రగడ్డకు చెందిన ఓ 44 ఏళ్ల డాక్టర్‌కు ఫేస్‌బుక్‌లో మహిళ పరిచయంతో ఆన్‌లైన్ ట్రేడింగ్ వైపు ఆకర్షితులయ్యారు. ఆమె మాటలు నమ్మి నకిలీ వెబ్‌సైట్‌లో భారీగా పెట్టుబడులు పెట్టారు. విడతల వారీగా ఆయన నుంచి ఏకంగా రూ.14.61 కోట్లు డిపాజిట్ చేయించుకుని మోసగించారు. ఇది తెలంగాణ సైబర్ క్రైమ్ చరిత్రలోనే రికార్డు మొత్తం.

హైదరాబాద్: ఇలా.. లాయర్, పోలీసు, డాక్టర్, ఐఏఎస్.. విద్యావంతులే సైబర్ వలలో చిక్కుతున్నారు. వీరిని మోసం చేస్తోంది అక్షరం ముక్కరాని, పాతికేళ్ల లోపు కుర్రాళ్లే. ఆంగ్లంలో మాట్లాడటం, అత్యాధునిక సాంకేతికతపై పట్టు సాధించడమే ఈ నేరస్తుల ప్రధాన అస్త్రంగా మారింది. బాధితులు మోసపోవడానికి అతి తెలివి, అత్యాశ, తొందరపాటే ప్రధాన కారణాలని తెలుస్తోంది.

**95% మందికి కనీస విద్యార్హతలేవు..**

పోలీసులకు చిక్కుతున్న సైబర్ నేరస్తుల్లో 95 శాతం మందికి సరైన చదువు, కనీస విద్యార్హతలు ఉండటం లేదు. అయినా డిజిటల్ టెక్నాలజీని వాడుకుంటూ నిమిషాల్లో రూ.లక్షల్లో గుంజేస్తున్నారు. నకిలీ వెబ్‌సైట్లు, యాప్‌లను సృష్టిస్తున్నారు. ఏఐ వాయిస్ క్లోనింగ్ చేయడం, డీప్‌ఫేక్ వీడియోలు సృష్టించడం వంటి కొత్త పద్ధతులను అలవోకగా వాడేస్తున్నారు. కస్టమర్ కేర్, డిజిటల్ అరెస్ట్, షేర్ మార్కెట్ ట్రేడింగ్, క్రిప్టో కరెన్సీ, వర్క్ ఫ్రమ్ హోమ్ పార్ట్ టైమ్ జాబ్స్ పేరుతో విద్యావంతులను సైబర్ ముఠాలు బురిడీ కొట్టిస్తున్నాయి. సైబర్ కేటుగాళ్ల నెట్‌వర్క్ ప్రధానంగా రాజస్థాన్, హరియాణా, బిహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచే ఆపరేట్ అవుతున్నాయి. 20--25 ఏళ్ల యువతను చేరదీసి ఆంగ్లం కమ్యూనికేషన్, బ్యాంకింగ్ లూప్‌హోల్స్‌పై శిక్షణ ఇచ్చి ఈ తరహా నేరాలకు పాల్పడుతున్నారు. పోలీసులకు దొరక్కుండా విదేశీ వర్చువల్ నంబర్లు (వీఓఐపీ), టెలిగ్రామ్ ఛానెళ్లు, డిజిటల్ వ్యాలెట్లను ఉపయోగిస్తున్నారు.

**అవగాహనే శ్రీరామరక్ష..**

గృహిణులు, నిరుద్యోగులు, విద్యావంతులకూ డిజిటల్ పరిజ్ఞానం, సైబర్ మోసాలపై అవగాహన అత్యవసరం. చట్టపరంగా డిజిటల్ అరెస్ట్ అనే విధానమే లేదని, ఎలాంటి ప్రభుత్వ సంస్థలు లేదా పోలీసులు ఫోన్ కాల్స్ ద్వారా డబ్బులు డిమాండ్ చేయరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా పోగొట్టుకున్న సొమ్మును వెనక్కి తెచ్చుకునే అవకాశం ఉంటుంది.

# ప్రపంచ టూరిజం హబ్‌గా తెలంగాణ!

మొదటిపేజీ తరువాయి
చారిత్రక కట్టడాలు, పురాతన దేవాలయాలు, కోటలు, జలపాతాలు, అడవులు, వన్యప్రాణి అభయారణ్యాలు, చెరువులు, జానపద కళలు, సంప్రదాయ వంటలు తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతను చాటుతున్నాయని తెలిపారు. ఈ ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసి మరింత మంది దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తెలంగాణలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

రామప్ప, వరంగల్, యాదాద్రి, భద్రాద్రి, అలంపూర్, మేడారం వంటి ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాంతాలతో పాటు హైదరాబాద్‌లోని వారసత్వ కట్టడాలను కూడా పర్యాటకంగా అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్లు సీఎం రేవంత్ చెప్పారు. ఇప్పటికే ప్రసిద్ధి చెందిన ప్రాంతాలతో పాటు కొత్త పర్యాటక ప్రదేశాలను కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం మౌలిక సదుపాయాలు, పర్యాటకులకు అవసరమైన వసతులు, రవాణా సౌకర్యాలు, నాణ్యమైన సేవలను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తన సందేశంలో వివరించారు.

తెలంగాణ పర్యాటక రంగంలో పెట్టుబడులను పెంచేందుకు తెలంగాణ టూరిజం పాలసీ 2025–30 ద్వారా అనుకూల వాతావరణాన్ని కల్పిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. కొత్త పర్యాటక ప్రాజెక్టులతో పాటు అడ్వెంచర్ టూరిజం, క్యారవాన్ పార్కులు, వే-సైడ్ అమినిటీస్, ఎకో టూరిజం వంటి విభాగాల్లో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, మెడికల్ టూరిజంతో పాటు హెరిటేజ్ టూరిజానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడులు పెరగడం ద్వారా కొత్త ప్రాజెక్టులు అందుబాటులోకి రావడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది. పర్యాటక అభివృద్ధిని కేవలం కొత్త ప్రాంతాల నిర్మాణానికి పరిమితం చేయకుండా స్థానిక ప్రజలకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎం తెలిపారు.

పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు అందించడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని చెప్పారు. పర్యాటక రంగంలో అనుబంధంగా పనిచేసే హోటళ్లు, ట్రావెల్ ఏజెన్సీలు, పర్యాటక సంస్థలు, కళాకారులు, హస్తకళాకారులు, స్థానిక యువత భాగస్వామ్యం కీలకమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పర్యాటకుల రాక పెరిగితే స్థానిక ఉత్పత్తులు, హస్తకళలు, సంప్రదాయ కళలకు కూడా మార్కెట్ విస్తరించే అవకాశం ఉంటుందని తెలిపారు.

తెలంగాణలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే క్రమంలో రాష్ట్ర వారసత్వాన్ని కాపాడటం, ప్రకృతిని పరిరక్షించడం, స్థానిక సంస్కృతికి గౌరవం ఇవ్వడం ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పర్యాటక అభివృద్ధి స్థిరమైన రీతిలో సాగేందుకు స్థానిక ప్రజలు, పర్యాటక రంగ సంస్థలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణకు వచ్చే ప్రతి పర్యాటకుడికి ఆత్మీయ స్వాగతం పలికే రాష్ట్ర ప్రత్యేకతలను ప్రపంచానికి చాటాలని ముఖ్యమంత్రి కోరారు. తెలంగాణను ప్రపంచ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దే ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు.

పర్యాటక రంగంలో కొత్త పెట్టుబడులు మరియు పాలసీ ప్రభావం గురించి మీరు ఎలా భావిస్తున్నారు? ఈ అంశంపై మీ అభిప్రాయాన్ని కామెంట్లలో తెలియజేయండి.

# మొబైల్ యూజర్లకు గుడ్ న్యూస్.. ఇక 28 కాదు 30 రోజుల ప్రీపెయిడ్ వ్యాలిడిటీ!

మొదటిపేజీ తరువాయి
ట్రాయ్ కొత్త నిబంధనల ప్రకారం మొబైల్ ప్రీపెయిడ్ కస్టమర్లకోసం టెలికాం కంపెనీలు 30 రోజుల వ్యాలిడిటీ, కేవలం వాయిస్, ఎస్ఎంఎస్ ప్లాన్లను తప్పనిసరిగా అందించాలని ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు 28 రోజుల ప్లాన్లతో ఏడాదికి 13 సార్లు రీఛార్జ్ చేయాల్సి వచ్చేది. ఇకపై 30 రోజుల ప్లాన్ అందుబాటులోకి రావడంతో ఏడాదికి 12 సార్లు రీఛార్జ్ చేసుకుంటే సరిపోతుంది. ప్రతి నెలా ఒకే నిర్దిష్ట తేదీన ప్లాన్ రెన్యూవల్ చేసుకునేలా ప్రత్యేక వెసులుబాటు ఉంటుంది.

మరోవైపు ఇంటర్నెట్ అవసరం లేని గ్రామీణ ప్రజలు, వృద్ధులు , ఫీచర్ ఫోన్ కస్టమర్ల కోసం తక్కువ ధరకే కేవలం కాలింగ్, ఎస్ఎంఎస్ ప్యాకేజీలు లభిస్తాయి. సెప్టెంబర్ 22, 2026న వచ్చిన ట్రాయ్ నోటిఫికేషన్ ప్రకారం, అక్టోబర్ 22, 2026 నాటికి టెలికాం ఆపరేటర్లు జియో, ఎయిర్‌టెల్, వీఐ తదితర సంస్థలు ఈ ప్లాన్లను పూర్తిగా అందుబాటులోకి తేవాల్సి ఉంటుంది.

# తెలంగాణలో మరో 41 కొత్త బార్లు.. హైదరాబాద్‌లోనే 14, వచ్చే నెల 12 వరకు దరఖాస్తులు

మొదటిపేజీ తరువాయి
వీటిలో గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పరిధిలోని టీసీయూఆర్ ప్రాంతంలోనే 14 బార్లు ఉన్నాయి. ఒక్కో దరఖాస్తుకు రూ.1 లక్ష రుసుము చెల్లించాలి. ఈనెల 28 నుంచి అక్టోబర్ 12 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ప్రాంతాన్ని బట్టి వార్షిక ఎక్సైజ్ ఫీజు రూ.30 లక్షల నుంచి రూ.44 లక్షల వరకు నిర్ణయించారు.

రాష్ట్రంలో కొత్త బార్ లైసెన్సుల కోసం తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 41 కొత్త 2బీ బార్ లైసెన్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ తాజాగా ఒక ప్రకటన జారీ చేసింది. ఇందులో తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) పరిధిలోని గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి ప్రాంతాల్లోనే 14 బార్లకు లైసెన్సులు ఇవ్వనున్నారు. మిగిలిన 27 బార్లు వివిధ మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో ఏర్పాటు కానున్నాయి. కొత్త బార్ లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకునే వారు ఒక్కో దరఖాస్తుకు రూ.1 లక్ష రుసుము చెల్లించాలి. సెప్టెంబర్ 28వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుంది. దరఖాస్తులకు చివరి తేదీని అక్టోబర్ 12వ తేదీగా ఎక్సైజ్ శాఖ నిర్ణయించింది. ప్రభుత్వ పనిదినాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు.

క్యూర్, తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో కొత్త ప్రాంతాల ఏర్పాటు, మున్సిపాలిటీల విస్తరణ, గ్రామాల విలీనం తదితర కారణాలతో పెరిగిన జనాభాకు అనుగుణంగా కొత్త 2బీ బార్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు ఎక్సైజ్ శాఖ తెలిపింది. కొత్తగా నోటిఫై చేసిన 41 బార్లలో అత్యధికంగా 14 బార్లు హైదరాబాద్ కోర్ అర్బన్ ప్రాంతంలో ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పరిధిలోని ఈ బార్లకు సంబంధించిన దరఖాస్తులను అబ్కారీ భవన్‌లోని కమిషనర్ కార్యాలయంతో పాటు సంబంధిత డిప్యూటీ కమిషనర్ కార్యాలయాల్లో సమర్పించవచ్చు.

మిగిలిన ప్రాంతాల్లోని దరఖాస్తులను ఆయా ఉమ్మడి జిల్లాల డిప్యూటీ కమిషనర్ కార్యాలయాలు, కమిషనర్ కార్యాలయం, సంబంధిత డీపీఈఓ కార్యాలయాల్లో సమర్పించే అవకాశం కల్పించారు. హైదరాబాద్ పరిధిలో 14 బార్లు ఉండగా.. ముదుచింతలపల్లి, ఎల్లంపేట, మొయినాబాద్, గుమ్మడిదల ప్రాంతాల్లో రెండేసి బార్లకు నోటిఫికేషన్ ఇచ్చారు. అలియాబాద్, చేవెళ్ల, కొడంగల్, పరిగి, గడ్డపోతారం, కోహీర్, బోధన్, భీమ్‌గల్, నర్సంపేట, స్టేషన్ ఘన్‌పూర్, కేసముద్రం, ములుగు వంటి ప్రాంతాల్లో ఒక్కో బార్‌కు దరఖాస్తులు ఆహ్వానించారు. అలాగే ఉమ్మడి జిల్లాల పరిధిలోని అశ్వారావుపేట, కల్లూరు, మహబూబ్‌నగర్, మక్తల్, దేవరకద్ర వంటి ప్రాంతాల్లోనూ కొత్త బార్ లైసెన్సులకు అవకాశం కల్పించారు. కొత్త బార్‌లకు చెల్లించాల్సిన వార్షిక ఎక్సైజ్ ఫీజు ప్రాంతాన్ని బట్టి మారుతుంది. టీసీయూఆర్ పరిధిలోని బార్లకు ఏటా రూ.44 లక్షలు ఎక్సైజ్ ఫీజుగా నిర్ణయించారు. నిజామాబాద్ జిల్లా బోధన్‌లోని బార్‌కు రూ.42 లక్షలు, మిగిలిన నోటిఫై చేసిన బార్లకు రూ.30 లక్షలు వార్షిక ఎక్సైజ్ ఫీజుగా చెల్లించాల్సి ఉంటుందని ఎక్సైజ్ శాఖ పేర్కొంది.

దరఖాస్తుదారులు లైసెన్స్ అర్హతలు, షరతులు, దరఖాస్తు విధానం, ప్రాంతాల వారీగా పూర్తి వివరాలను తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించవచ్చని సంబంధిత అధికారులు వెల్లడించారు. దరఖాస్తు గడువు అక్టోబర్ 12వ తేదీతో ముగియనున్నందున.. నిబంధనలను పరిశీలించిన తర్వాత నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

# RRC దక్షిణ రైల్వేలో ఉద్యోగాలు..

మొదటిపేజీ తరువాయి
భారతీయ పౌరులు, 'భారత్ స్కౌట్స్ & గైడ్స్'లో యాక్టివ్ మెంబర్‌షిప్ ఉన్న అర్హత గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తులకు అక్టోబర్ 18, 2026 చివరి తేదీ. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 17 ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. లెవెల్-2 పోస్టులు 3, లెవెల్ 1 పోస్టులు 14 వరకు ఉన్నాయి.

పోస్టును బట్టి గుర్తింపు పొందిన బోర్డు నుంచి 10వ తరగతి/ఐటీఐ లేదా 12వ తరగతి (10+2) ఉత్తీర్ణత ఉండాలి. అభ్యర్థులు కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. అదనంగా 'భారత్ స్కౌట్స్ & గైడ్స్'కు సంబంధించిన నిర్దేశిత అర్హతలు కలిగి ఉండాలి. అభ్యర్థుల వయసు 18 నుంచి 33 సంవత్సరాల మధ్య ఉండాలి. నోటిఫికేషన్‌లో పేర్కొన్న నిబంధనల ప్రకారం రిజర్వేషన్ కేటగిరీలకు వయోపరిమితిలో సడలింపు వర్తిస్తుంది.

అర్హత గల అభ్యర్థులు దక్షిణ రైల్వే/ఆర్‌ఆర్‌సీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకునే ముందు విద్యార్హత, వయోపరిమితి, స్కౌట్స్ & గైడ్స్ అర్హతలు, ఇతర నిబంధనలను అధికారిక నోటిఫికేషన్‌లో పూర్తిగా పరిశీలించాలి. అభ్యర్థుల ఎంపిక రాత పరీక్ష ఆధారంగా జరుగుతుంది. స్కౌట్స్ & గైడ్స్‌కు సంబంధించిన అర్హతలు, సర్టిఫికెట్ల పరిశీలన వంటి ప్రక్రియలు కూడా నోటిఫికేషన్‌లో పేర్కొన్న నిబంధనల ప్రకారం ఉంటాయి. ఎంపికైన అభ్యర్థులకు పోస్టును బట్టి నెలకు రూ.20,000 నుంచి రూ.25,000 వరకు బేసిక్ పే లభిస్తుంది. దీనికి నిబంధనల ప్రకారం ఇతర అలవెన్సులు వర్తిస్తాయి.

# బీఆర్ఎస్‌పై ప్రజలకు ప్రేమ తగ్గలేదన్న కేటీఆర్

మొదటిపేజీ తరువాయి
కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. శంషాబాద్‌లో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్‌లో ఒక్క ఇటుక కూడా వేయలేదన్నారు. శాంతిభద్రతలు సైతం సరిగా లేవని.. పోలీసులు కూడా కాంగ్రెస్ నేతల మాటలే వింటున్నారని ఆరోపించారు. పారిశ్రామిక వేత్తలు చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రెండేళ్లలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందన్నారు.

**సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సూటి ప్రశ్నలు**

ఈ నెల 30న సిరిసిల్లకు వెళ్తున్న సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. 8 వేల ఎకరాల భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2,400 ఎకరాలు రికవరీ చేసిన వివరాలు బయటపెట్టాలన్నారు. "నేతన్నలకు రూ.60 కోట్ల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు. 10 శాతం యార్న్ సబ్సిడీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసింది. దాని సంగతేంటి? నేతన్న, రైతన్న, విద్యార్థులకు సీఎం రేవంత్ సమాధానం చెప్పాలి. హామీల అమలుపై స్పష్టమైన తేదీలు ప్రకటించాలి. సిరిసిల్ల అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# ప్రజల భూ సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:**
ప్రజల భూ సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.
దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న యూఎల్సీ దరఖాస్తులకు మోక్షం లభించిందని మంత్రి పేర్కొన్నారు. యూఎల్సీ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి తెలిపారు. అర్హత ఉన్న యూఎల్సీ కేసులను పరిశీలించి క్రమబద్ధీకరించాలని మంత్రి అధికారాలకు ఆదేశాలుజారీ చేశారు. దాని అనుగుణంగా జీవో 455, 456, 747, 92 కింద పెండింగ్ దరఖాస్తులపై తాజా ఉత్తర్వులు జారీ చేసింది. యూఎల్సీ దరఖాస్తుల పరిష్కారానికి మార్గం సుగమమైంది. అర్హత ఉన్న కేసుల్లో నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని ఆదేశించింది.
2016లో గత ప్రభుత్వం యూఎల్సీ భూములపై
జీవో జారీ చేసినా అమలు నోచుకోలేదు. 22A సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ హామీలకు కార్యరూపం దాల్చింది. 22-ఎ సమస్యలపై ఇప్పటికే మూడు కీలక నిర్ణయాలు తీసుకుంది. పలు జీవోల అనుగుణంగా ఇప్పటికే ఉత్తర్వులు వెలువడ్డాయి.
22-Aలో ఉన్నా అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతి లభించినట్లు అయింది. మిగిలిన 22-A సమస్యలకూ ఫాస్ట్‌ట్రాక్‌లో పరిష్కారం లభించనుంది.

# ఘనంగా ఎస్ఎస్ఎస్ డివోషనల్ గ్రూప్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

## పాల్గొన్న ప్రముఖులు








**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:**
ఎస్ఎస్ఎస్ డివోషనల్ గ్రూప్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఎస్ఎస్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎస్ఎస్ఎస్ డివోషనల్ గ్రూప్ చైర్మన్ ప్రముఖ కేరళ జ్యోతిష్య నిపుణులు శివ నరసింహన్ తంత్రి మాట్లాడుతూ.. భక్తి, సేవా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక రంగంలో విశేష సేవలందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరింత విస్తృతంగా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను నిర్వహించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ వేడుకలకు గ్రూప్ సభ్యులు, ఆధ్యాత్మిక వేత్తలు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యామ డేంజర్ -ముంచుకొస్తున్న ఎల్నినో ముప్పు





**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:**
ఇప్పటికే సాగు, తాగునీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్న రాష్ట్రానికి మున్ముందు మరిన్ని గడ్డ పరిస్థితులు రానున్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న ఎల్ నినో.. వచ్చే నెల నాటికి 'సూపర్ ఎల్ నినో'గా మారనున్నది. అది వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగనున్నది. వచ్చే ఏడాది సమ్మర్, ప్రీ- మాన్సూన్ హీట్ వేవ్ కలిసే ఉంటాయని.. సాధారణంతో పోలిస్తే పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతాయని.. ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంవో)తో పాటు భారత్‌లోని 188 మంది శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. గత ఏడున్నర దశాబ్దాలలో 23 సార్లు ఎల్ నినో పరిస్థితి ఇండియాలో వచ్చిందని, అందులో 11 సార్లు మాత్రమే నీటి కొరతతో కరువు లాంటి పరిస్థితి తలెత్తిందని, ఈసారి చాలా తీవ్రమైన పరిస్థితే ఉంటుందని శాస్త్ర వేత్తలు
హెచ్చరించారు. ఈ ప్రభావం వ్యవసాయంతో పాటు అనేక రంగాలపై పడి, చివరకు ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేస్తుందని డబ్ల్యూఎంవో పేర్కొన్నది. ప్రభుత్వాలు మేల్కొని ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని శాస్త్ర వేత్తలు సూచించారు.

**రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రభావం**
ఎల్ నినో ఎఫెక్ట్ ఇప్పటికే పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బంది పడుతున్నారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో కెనాళ్ల ద్వారా పొలాలకు నీళ్లు విడుదల చేయడం లేదు. కేవలం తాగునీటి అవసరాలకే ప్రాధాన్యం ఇస్తామని ప్రభుత్వాలు పేర్కొన్నాయి. ఖరీఫ్ వ్యవసాయం సాధారణం కంటే తగ్గడంతో నవంబర్ చివరి నాటికి గ్రామీణ ఆర్థిక ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అది గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తి మీద ప్రభావం చూపుతుందని, రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాల్సిన పరిస్థితులు వస్తాయని భావిస్తున్నారు. ఇప్పటికే ఎల్ నినో కారణంగా వ్యవసాయ అవసరాలకు 24 గంటల కరెంట్ సరఫరాకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వీలైనంత వరకు అధిగమించే ప్రయత్నాలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శాసన మండలి వేదికగా పేర్కొన్నారు. జల విద్యుత్ ఉత్పత్తి దాదాపుగా నిలిచిపోయిందని, కేవలం థర్మల్ కరెంట్‌తోనే నెట్టుకురావాల్సి వస్తున్నదని.. దీనికి తోడు వాతావరణం వేడెక్కడంతో సమ్మర్ తరహాలో వినియోగం గరిష్ట స్థాయికి చేరుకున్నదని తెలిపారు.

**రబీపై ఆశల్లేవ్**
సూపర్ ఎల్ నినో వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగనుండడం.. ఆ తర్వాత వచ్చే సమ్మర్ వేడి, దాని వెన్నంటే వచ్చే నైరుతి రుతుపవనాల పై నెగెటివ్ ప్రభావంతో దాదాపు సంవత్సరం వరకు ఇదే పరిస్థితి వెంటాడనున్నది. దీంతో వచ్చే సమ్మర్లో వడగాలులు మరింత తీవ్రం కానున్నాయి. ఆగస్టులో 16% లోటు వర్షపాతం ప్రభావం సెప్టెంబర్లోనూ కంటిన్యూ అయ్యి ఖరీఫ్పై మరింత ప్రతికూల ప్రభావం చూపనున్నది. పంటల దిగుబడులు, గ్రామీణ రాబడిని దెబ్బతీసే ప్రమాదముంది. రబీ సాగు సైతం ఈసారి ప్రశ్నార్థకమే. ఖరీఫ్ డీలాపడిన రైతులకు రబీ మీద పెద్దగా ఆశల్లేవ్. మహారాష్ట్రలోని మరాఠ్వాడాలో 40% వర్షపాత లోటుతో పరిస్థితి దారుణంగా మారిందని శాస్త్రవేత్తలు గుర్తుచేశారు. అందుకే ఖరీఫ్ పప్పుధాన్యాల దిగుబడి సగానికి పైగా తగ్గిందని 'కరెంట్ సైన్స్' స్టడీలో తేలింది. ఎల్ నినో ముప్పుతో ఆహార భద్రత కూడా ప్రభావితం కానున్నందున ప్రభుత్వాలు తక్షణమే కరువు నిరోధక చర్యలు చేపట్టాలని, రైతులకు పంట సలహాలు ఇవ్వాలని, ముందస్తు సహాయక చర్యలు అందించాలని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇటీవల సూచించారు.

**పడిపోయిన సగటు వర్షపాతం**
ఎల్ నినో కారణంగా నైరుతి రుతుపవనాల ప్రభావం దాదాపు లేకుండా పోయిందని, కేవలం అల్పపీడనం కారణంగా అప్పుడప్పుడూ వర్షాలు కురుస్తున్నాయని భారత వాతావరణ కేంద్రం రెండు నెలల క్రితమే స్పష్టం చేసింది.
ప్రపంచ వాతావరణ సంస్థ ఇటీవల రూపొందించిన నివేదికలో ఆగస్టు నెలలో భారత్లో సగటున 16% వర్షపాతం తగ్గినట్లు పేర్కొన్నది. దక్షిణాది రాష్ట్రాల్లో నైరుతి రుతుపవనాల వానలే దాదాపు లేవని వివరించింది.
రానున్న రోజుల్లో ఎల్ నినో పరిస్థితి మరింత తీవ్రమై 'యామ డేంజర్ ఎల్ నినో'గా మారనున్నందున సాధారణం కంటే ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు కానున్నట్లు తెలిపింది. ఈ మార్పులు వచ్చే ఏడాది వరకూ కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది.
ఈసారి ఎల్ నినో పరిధి పెద్దగానే ఉండబోతున్నదని వెల్లడించింది. గత 50 ఏండ్లలో వచ్చిన ఎల్ నినోలతో పోలిస్తే ఈసారి తీవ్రమైనదేనని చెప్పింది.
రాబోయే నెలల్లో పరిస్థితి తీవ్రంగా ఉంటుందని 'స్కై మెట్' వైస్ ప్రెసిడెంట్ మహేశ్ పలావత్ తెలిపారు. ఈశాన్య రుతుపవనాలను కూడా ఎల్ నినో ప్రభావితం చేయవచ్చన్నారు. ఈసారి శీతాకాలం కూడా 'వెచ్చగా' ఉంటుందని పేర్కొన్నారు.

# బీజేపీ వకాల్తా పుచ్చుకుని మాట్లాడడం సిగ్గు చేటు

## రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కోసం రాహుల్ గాంధీ వెనక్కి తగ్గరు

**రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:**
కేంద్ర ఎన్నికల సంఘానికి మద్దతుగా బీజేపీ వకాల్తా పుచ్చుకుని మాట్లాడడం కాదు. ఎన్నికల సంఘం బీజేపీ అనుబంధ సంస్థ కాదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు హైదరాబాద్ లో ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.సీఈసీని కాపాడటం కాదు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. సీఈసీని సమర్థించడం కాదు. ఆయన నుంచి సమాధానాలు కోరాలని, బీజేపీ నేతలు రాజకీయ వకాల్తా మానుకుని సీఈసీని సమాధానం చెప్పాలన్నారు. రాహుల్ గాంధీ పోరాటం పదవుల కోసం కాదని , ప్రతి భారతీయుడి ఓటు కోసం అని మంత్రి అన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పోరాడుతామన్నారు.
ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించడం దేశంపై దాడి కాదు. రాజ్యాంగ సంస్థల జవాబుదారీతనాన్ని కోరడమే నిజమైన దేశభక్తి అని మంత్రి తెలిపారు. ప్రశ్న అడిగితే కుట్ర..సమాధానం కోరితే దాడి అనడం బీజేపీ విధానం అని మంత్రి వ్యాఖ్యానించారు.
ఇద్దరు ఎన్నికల కమిషనర్లు 14 అభ్యంతరాలు నమోదు చేసినట్లు కథనాలు వచ్చాయని వివరించారు. అన్ని నిర్ణయాలూ ఏకగ్రీవమైతే 14 అభ్యంతరాలు ఎందుకు వచ్చాయని ప్రశ్నించారు. ఫారం--6 మార్పులు, ఓటరు డేటా కేంద్రీకరణపై సీఈసీ వివరణ ఇవ్వాలని మంత్రి డిమాండ్ చేశారు. ఓటర్ల పేర్ల చేర్పులు, తొలగింపులు, అప్పీళ్లపై అభ్యంతరాలకు సమాధానం చెప్పాలన్నారు.
ఓటరుసాఫ్ట్‌వేర్‌లోమార్పులనుఎవరు ఆమోదించారోవెల్లడించాలన్నారుఅన్నీ ఏకగ్రీవమే అనే ఒక్క మాటతో 14 అభ్యంతరాలను చెరిపేయలేరని మంత్రి పేర్కొన్నారు. సుప్రీంకోర్టు పిటిషన్‌లో ఉన్నవి ఆరోపణలు మాత్రమే. ఇంకా నిర్ధారణ కాలేదన్నారు. ఆరోపణలు నిర్ధారణ కాలేదని ప్రజలకు సమాధానం చెప్పకుండా తప్పించుకోలేరని తెలిపారు.
విషయం కోర్టులో ఉన్నా ప్రజల పట్ల సీఈసీ జవాబుదారీతనం కొనసాగుతుందని ఉత్తమ్ స్పష్టం చేశారు. ఓటరు పేరు కంప్యూటర్‌లో ఒక వరుస కాదు. రాజ్యాంగంలో పౌరుడి స్థానం ఉత్తమ్ అన్నారు. సాఫ్ట్‌వేర్ తప్పిదంతో ఓటు హక్కు పోతే అది టెక్నికల్ గ్లిచ్ కాదని, ఒక్క అర్హుడి పేరు తొలగినా ప్రజాస్వామ్యంలో ఒక గొంతు మూగబోయినట్లేనని ఉత్తమ్ అన్నారు. పేదలు, వలస కార్మికులు, యువత సాంకేతిక లోపాలకు మూల్యం చెల్లించకూడదన్నారు. పేరు తొలగించిన ప్రతి అర్హుడికీ సులభమైన అప్పీల్ అవకాశం కల్పించాలన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత పేరు చేరిస్తే ప్రయోజనం ఏమిటి? అని ఉత్తమ్ ప్రశ్నించారు. సీఈసీని బీజేపీ సమర్థిస్తే సందేహాలు తొలగవన్నారు.సీఈసీ స్వయంగా ఆధారాలతో సమాధానం చెబితేనే ప్రజల విశ్వాసం నిలుస్తుందని
ఉత్తమ్ చెప్పారు. విశ్వసనీయమైన వివరణ ఇవ్వలేకపోతే జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఉత్తమ్ డిమాండ్ చేశారు.
అవసరమైతే సీఈసీని తప్పుకోవాలని కేంద్ర ప్రభుత్వమే కోరాలని మంత్రి సూచించారు. మా పోరాటం ఒక వ్యక్తిపై కాదు. వ్యవస్థలో పారదర్శకత కోసం అని ఉత్తమ్ స్పష్టం చేశారు. ఓటును కాపాడితేనే రాజ్యాంగం నిలుస్తుందని ఉత్తమ్ అన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కోసం రాహుల్ గాంధీ వెనక్కి తగ్గరని ఉత్తమ్ తెలిపారు.
ఓటు హక్కును దెబ్బతీసే ప్రయత్నాలపై కాంగ్రెస్ మౌనంగా ఉండదని ఉత్తమ్ స్పష్టం చేశారు.

# రబీ సాగుపై నేటి నుంచి రెండు రోజుల జాతీయ సదస్సు

## కేంద్ర--రాష్ట్రాల సమన్వయం బలోపేతమే ప్రధాన లక్ష్యం

**వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుపై ప్రత్యేక దృష్టి**
**రాష్ట్రాల వ్యవసాయ మంత్రులు, ఉన్నతాధికారులు, ఐసీఏఆర్ ప్రతినిధుల భాగస్వామ్యం**





**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:**
రబీ సీజన్--2026కు సంబంధించి వ్యవసాయ రంగంలో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించేందుకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు సెప్టెంబర్ 28, 29 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనుంది. పూసాలోని ఎన్ఏఎస్సీ కాంప్లెక్స్‌లో ఉన్న భారతరత్న సి. సుబ్రమణ్యం ఆడిటోరియంలో నిర్వహించే ఈ సదస్సును కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రారంభించనున్నారు.
రాష్ట్రాల వ్యవసాయ మంత్రులు, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు, ఐసీఏఆర్ ప్రతినిధులు, వ్యవసాయ రంగానికి చెందిన ఇతర భాగస్వాములు ఈ సదస్సులో పాల్గొని రానున్న రబీ సీజన్‌కు సంబంధించిన ప్రాధాన్యతలు, సన్నద్ధతపై విస్తృతంగా చర్చించనున్నారు.

**కేంద్ర--రాష్ట్రాల సమన్వయంపై దృష్టి**
వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకత, సుస్థిరతను పెంచడంతో పాటు రైతుల ఆదాయాన్ని మెరుగుపరిచేందుకు కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం సదస్సు ప్రధాన లక్ష్యం. ఇటీవల నిర్వహించిన ప్రాంతీయ వ్యవసాయ సదస్సుల ద్వారా వచ్చిన సూచనలు, ఫలితాలను కూడా ఇందులో సమీక్షించనున్నారు.
మొదటి రోజు మూడు ప్రధాన అంశాలపై సమాంతరంగా ప్రత్యేక చర్చలు నిర్వహించనున్నారు. ఆత్మనిర్భరత--పంటల వైవిధ్యీకరణ--ఉత్పత్తి వృద్ధి, సుస్థిరత--వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయం, డిజిటల్ వ్యవసాయం--మౌలిక సదుపాయాలు--ఆర్థిక సహాయం--రిస్క్ మేనేజ్‌మెంట్ అంశాలపై చర్చలు జరగనున్నాయి.
పప్పుధాన్యాల్లో ఆత్మనిర్భరత, నూనెగింజలు, ఆయిల్‌పామ్, ఉద్యానవన పంటలు, పత్తి, విత్తనాల లభ్యత, విత్తన సరఫరా వ్యవస్థలో సంస్కరణలు, ప్రకృతి వ్యవసాయం, భూసార పరిరక్షణ, వ్యవసాయ యాంత్రీకరణ, ఎఫ్‌పీఓలకు ఆర్థిక సహాయం, మౌలిక సదుపాయాలు, మార్కెటింగ్ సంస్కరణలు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.
అలాగే పీఎం ధన్-ధాన్య కృషి యోజన, కిసాన్ క్రెడిట్ కార్డు, డిజిటల్ వ్యవసాయం, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, పంటల సంరక్షణ, వ్యవసాయ గణాంకాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు.

**రెండో రోజు రబీ కార్యాచరణపై సమీక్ష**
రెండో రోజు ప్రాంతీయ వ్యవసాయ సదస్సుల నుంచి వచ్చిన ముఖ్యమైన అంశాలతో పాటు మొదటి రోజు జరిగిన చర్చల ఫలితాలను సమీక్షించనున్నారు. రబీ సీజన్ వాతావరణ పరిస్థితుల అంచనా, ఎరువుల లభ్యత, సమతుల్య ఎరువుల వినియోగం, డిజిటల్ అగ్రికల్చర్ మిషన్, ఫార్మర్ రిజిస్ట్రీ, డిజిటల్ క్రాప్ సర్వే, అగ్రిస్టాక్ తదితర అంశాలు ఎజెండాలో ఉండనున్నాయి.
పప్పుధాన్యాల్లో ఆత్మనిర్భరత మిషన్, జాతీయ వంటనూనెల మిషన్, పంటలు--విత్తనాల పరిస్థితి, మెరుగైన వంగడాల వినియోగం, పీఎం ధన్-ధాన్య కృషి యోజన, మార్కెటింగ్ సంస్కరణలు, ఆత్మ (ూూహీూ), కృషి విజ్ఞాన కేంద్రాల (ఖఎఖ) ద్వారా వ్యవసాయ ప్రణాళికల రూపకల్పనపై కూడా చర్చించనున్నారు.

**రైతుల సాధికారతకు రోడ్‌మ్యాప్**
రాష్ట్రాల వ్యవసాయ మంత్రులు తమ రాష్ట్రాల్లోని పరిస్థితులు, అనుభవాలు, ప్రాధాన్యతలు, రబీ సీజన్ సన్నద్ధతకు సంబంధించిన సూచనలను సదస్సులో వెల్లడించనున్నారు. రాష్ట్రాల నుంచి వచ్చే సూచనలు, రెండు రోజుల చర్చల ఫలితాల ఆధారంగా రబీ ప్రచారం--2026కు సమన్వయంతో కూడిన కార్యాచరణ రూపొందించనున్నారు.
ముగింపు సమావేశంలో రబీ పంటల ఉత్పత్తి పెంపు, రైతుల సాధికారతకు పటిష్ఠమైన రోడ్‌మ్యాప్‌ను రూపొందించనున్నారు. 'ఆత్మనిర్భర భారత్--వికసిత భారత్' లక్ష్యాలకు అనుగుణంగా ఆహార, పోషక భద్రతను సాధించేందుకు అవసరమైన చర్యలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలి

**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
**-పాల్గొన్న మంత్రి వివేక్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్**




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:**
ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం రవీంద్రభారతిలో
వెనుకబడిన తరగతుల ఆధ్వర్యంలో తెలంగాణ పద్మశాలి కో- ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన
ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111 జయంతి వేడుకల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే అనిల్ లు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ, ప్రజా పాలనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బీసీ సామాజిక వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని , దానికి తగ్గట్టుగా మన బీసీ వర్గాలను ఒకటే తాటిపై ఉండి మనకు కావాల్సిన లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. మళ్లీ వచ్చే ఎన్నికల్లో పద్మశాలి కమ్యూనిటీ తరఫున ఐదుగురు ఎమ్మెల్యే లను సాధించుకొని మేము అందరం కలిసికట్టుగా ఉన్నామని నిరూపించాలని
అని మంత్రి పొన్నం అన్నారు. బడుగు, బలహీన వర్గాలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి బాపూజీ చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, బీసీల అందరికీ రోల్ మోడల్ కొండా లక్ష్మణ్ బాపూజీ అని ,
ప్రస్తుతం బీసీ మూమెంట్ ను ముందుకు తీసుకెళ్ళడానికి .. మంత్రి పొన్నం, మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు ఒక యూనివర్సిటీ కి, హాస్పిటల్ కి ప్రభుత్వం పేరు పెట్టిందని ఆయన గుర్తు చేశారు.
ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ దూడెం వెంకటరమణ, హ్యాండ్లూమ్ వైస్ చైర్మన్ జక్కని అనిత, కార్పొరేషన్ ,మెట్టు సాయి కుమార్ , బీసీ సంఘం నేత జాజుల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గుంజ రేణుక నారాయణ, కమర్తపు మురళి, అవ్వారి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు ఆదర్శనీయం మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27:

తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమర:–యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.
జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను
కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ లోఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పుష్పమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం



కోసం జీవితాంతం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. సమాజంలోని అణగారిన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బాపూజీ చూపిన సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాసేవ మార్గాలను నేటి తరాలు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు.
కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సమాజంలోని అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.
కలెక్టర్ కార్యలయంలో డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్ కొండ లక్ష్మణ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొండ లక్ష్మణ్ బాపు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. కొండ లక్ష్మణ్ బాపు సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి సి సంక్షేమ శాఖ అధికారులు, కుల సంఘాల నాయకులు, క్యాంప్ ఆఫీస్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

# పరిడ విల్లిన మెదక్ సంస్కృతి వైభోగం 16 కళారూపాల తో ప్రపంచ పర్యాటక దినోత్సవ ర్యాలీ. ప్రపంచానికి అన్నం పెట్టింది మెతుకు సీమ

- మెదక్ పర్యాటక కేంద్రాలను ప్రపంచానికి పరిచయం చేయాలి
- మెదక్ ఎంపీ మాధవ నేని రఘునందన్ రావు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27:

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లాలో ఆదివారం 4000 మంది తో ర్యాలీ నిర్వహించారు.
ఈ ర్యాలీని మెదక్ ఖిల్లా పై కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,మెదక్ మున్సిపల్ చైర్పర్సన్ రాధిక భూపతి రాజులు జెండా ఊపి ప్రారంభించారు ప్రారంభించారు.
మెదక్ ఖిల్లా సందర్శనార్థం టికెట్ కౌంటర్ ను ప్రారంభించారు. మెదక్ ఖిల్లా నుంచి వెస్లీ కళాశాల వరకు భారీ ఎత్తున ర్యాలీ కొనసాగింది.
ఈ ర్యాలీలో డప్పు, డోలు, తంబుర, చిందు, భాగవత, బోనాలు,బతుకమ్మ,లంబడి, గీతా కార్మికులు ,కరాటే , ఎన్సిసి విద్యార్థులు ,ఒగ్గు తదితర తదితర కళాకారులు వారి వేషధారణలో పాల్గొన్నారు. అనంతరం వెస్లీ కళాశాలలో పర్యాటక రంగ ఏవీ నీ వీక్షించారు .
శాంతిసందేశానికిసూచికగా ఎంపీ,కలెక్టర్,అదనపు ఎస్పీ , మున్సిపల్ ఛైర్పర్సన్ తెల్లటి పావురాలను ఎగురవేసి, మెదక్ పర్యాటక రంగా అధికారిక వెబ్ సైట్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. ప్రపంచానికి అన్నం పెట్టిన చరిత్ర మెతుకు సీమ మెదక్ అన్నారు. రాష్ట్రస్థాయిలో పర్యాటక రంగంలో మొదటి బహుమతి పొందిన కలెక్టర్ ప్రతిమా సింగ్ ను అభినందించారు. మోదీ నాయకత్వంలో భారతదేశంలో పర్యాటక రంగం చాలా అభివృద్ధి సాధించిందని ప్రపంచంలో ఉన్న 175 దేశాలు భారతదేశానికిపర్యాటకసంస్థలను సందర్శిస్తున్నారని అన్నారు. భారత్ టూరిజం లో చాలా ముందుకెళు ందని తెలిపారు. శని, ఆదివారాల్లో పర్యాటక ప్రేమికుల దృశ్య ట్రాఫిక్ నియంత్రించాలని సూచించారు.
మెదక్ జిల్లా ప్రకృతి కాపాడాలన్నారు. ప్రకృతి , టూరిస్ట్ ప్రదేశాల్లో ప్లాస్టిక్ నిషేధించాలని సూచించారు. ప్లాస్టిక్ బదులుగా స్టీల్ వస్తువులను ఉపయోగించాలన్నారు. జిల్లా యంత్రాంగం పర్యాటక అభివృద్ధి కోసం జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో మెదక్ జిల్లా



వెనకబడిందన్నారు.కలెక్టర్ ప్రతిమా సింగ్ వచ్చిన తర్వాత మెదక్ అభివృద్ధికి కొత్త ఊపొచ్చిందని ప్రశంసించారు.ఆదిలాబాద్, ములుగు జిల్లాలకు పోటీగా మెదక్ టూరిజం అభివృద్ధి చెందుతోందని తెలిపారు.పోచారం అభయారణ్యం, నర్సాపూర్ అర్బన్ పార్క్, ఏడుపాయల వనదుర్గ, మెదక్ చర్చి తదితర ప్రాంతాల మరింత అభివృద్ధి చేయాలన్నారు.
మెదక్ జిల్లాను ప్రత్యేక టూరిజం సర్క్యూట్గా అభివృద్ధి చేసేందుకు కలెక్టర్ కృషి చేస్తుందన్నారు.
నర్సాపూర్ అడవుల అందాలను సినీ పరిశ్రమ కూడా గుర్తించిందన్నారు. పర్యాటక అభివృద్ధితో హోటళ్లు, టూరిస్ట్ గైడ్లు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. ప్రపంచ చిత్రపటం లో టూరిజం ర్యాంకింగ్ విషయంలో భారతదేశం 69వ స్థానంలో ఉండేదని, నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక టూరిజం విషయంలో. 69 నుంచి 39 వ స్థానానికి ఎదిగిందన్నారు. ప్రపంచ పర్యాటక పటంలో భారత్ స్థానం మెరుగుపడుతోందనీ వివరించారు. మెదక్ పర్యాటక ప్రాంతాలను సందర్శించేలా దేశవ్యాప్తంగా ప్రచారం చేయాలని యువతకు పిలునిచ్చారు. మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్థానిక భాష నేర్చుకుని జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.
మన ప్రాంతంలో పుట్టిన మనమే మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. కలెక్టర్ కలలు కంటున్న టూరిజం సర్క్యూట్ను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.
మన ఊరు.. మన ప్రాంతం.. మనమే రక్షించుకోవాలని కోరారు.
జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో చాలా చారిత్రక వారసత్వ , సాంస్కృతిక సంపద, కలిగి ఉందని , దానిని భావితరాల కు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిది అన్నారు. పర్యాటక సర్క్యూట్ గా చేసేందుకు 14 ప్రదేశాలను గుర్తించామన్నారు. మెదక్ జిల్లా పర్యాటక ప్రదేశాలను ప్రపంచ స్థాయి గుర్తింపు తేవడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జిల్లాలో టూరిజం అభివృద్ధి చెందితే స్థానిక ప్రజలకే ఉద్యోగ ఉపాధి మార్గాలు లభిస్తాయని తెలిపారు.
జిల్లా అదనపు ఎస్పి విక్రమ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ .. జిల్లా చారిత్రక ప్రదేశాలను, వారసత్వ సంపదను భవిష్యత్ తరాల కోసం కాపాడుకోవాలన్నారు. మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజు మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో అనేక వారసత్వ సంపదను కలిగి ఉండడం జిల్లా ప్రజల అదృష్టం అన్నారు. వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తరలివచ్చి మెదక్ ను సందర్శించేలా ప్రజల సహకరించాలన్నారు. ఈ సందర్భంగా పర్యాటక రంగంపై చదివిన కవిత ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పర్యాటక దినోత్సవం సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మేమంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, జెడ్పి సీఈవో, జిల్లా టూరిజం అధికారి ఎల్లయ్య, మెదక్ ఆర్డీవో రమాదేవి , డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, స్పోర్ట్స్ ఆఫీసర్ రమేష్, మెదక్ మున్సిపల్ కమిషనర్ నవీన్, మెదక్ తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కళాకారుడు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భారత త్రోబాల్ జట్టులో చాకలి శేరిపల్లి బిడ్డ ఆకుల అక్షితకు ఘన సత్కారం

- ఏషియన్ చాంపియన్‌షిప్‌కు ఎంపికైన అక్షితను అభినందించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి
ప్రోత్సాహకంగా రూ.10,000 ఆర్థిక సహాయం అందజేత

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27:

జాతీయ స్థాయి త్రోబాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, భారత జట్టుకు ఎంపికై ఏషియన్ చాంపియన్‌షిప్‌కు సిద్ధమవుతున్న నల్గొండ జిల్లా చింతపల్లి మండలం చాకలి శేరిపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారిణి ఆకుల అక్షితను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా కంకణాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... అంతర్జాతీయ క్రీడా వేదికపై



భారతదేశంతో పాటు తెలంగాణ రాష్ట్రానికి, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని, వారికి సరైన ప్రోత్సాహం, అవకాశాలు లభిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అద్భుతాలు సృష్టించగలరని అన్నారు.
క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో అక్షితకు రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశానాన్నారు. రాబోయే ఏషియన్ చాంపియన్‌షిప్‌లో అక్షిత అత్యుత్తమ ప్రతిభ కనబరిచి దేశానికి పతకం సాధించి విజయం సాధించాలని ఆయన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాచర్ల శ్రీశైలం, ఉప సర్పంచ్ పగడాల వెంకటయ్య, ఆకుల జగతయ్య, వార్డు సభ్యులు మరియు గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవనకొండలో దోమల కాటుకు. చిన్నారి ప్రాణాలతో పోరాటం పారిశుధ్య సమస్యలపై ఫిర్యాదులు.పట్టించుకోని అధికారులు?

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27:





ఆలూరునియోజకవర్గంపరిధిలోనిదేవనకొండమండలం దేవనకొండ గ్రామానికి చెందిన 19 నెలల బాలుడు బోయ రేవంత్‌నాయుడు తీవ్ర జ్వరంతో అస్వస్థతకు గురై కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో నాలుగు రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించడంతో దేవనకొండ నుంచి కర్నూలుకు తరలించారు.బాలుడి తండ్రి, జర్నలిస్టు బోయ నరసనాయుడు మాట్లాడుతూ దేవనకొండ గ్రామంలోని మురుగు కాలువలు, శుభ్రం చేయకపోవడంతోదోమల బెడద, పందుల సంచారం వంటి సమస్యలపై 45 రోజుల క్రితమే పంచాయతీ కార్యదర్శి శంకరమ్మతో పాటు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్యం లోపించడంతో గ్రామంలోని పలువురు చిన్నారులు తీవ్ర అనారోగ్యాలకు గురై వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని అన్నారు. పంచాయతీ అధికారులను ఎన్నిసార్లు పారిశుధ్యం పాటించాలని కోరిన వారు నిర్లక్ష్యం చేయడంతో 'మాబిడ్డఅనారోగ్యానికిగురైకర్నూలుపభుత్వాసుపత్రిలోచికిత్సపొందుతున్నారన్నారు. మా బిడ్డకు మెరుగైన చికిత్స అందించి కాపాడాలి' అంటూ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు.బాలుడి అనారోగ్యానికి పారిశుధ్య లోపాలే కారణమని ఇప్పటివరకు వైద్యపరంగా నిర్ధారణ కాలేదు. ఆరోగ్యశాఖ అధికారులు బాలుడి ఇంటిని, పరిసరాలను పరిశీలించి మందులు పిచికారీ చేశారు.దేవనకొండ పారిశుధ్య పరిస్థితులపై కలెక్టర్ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# శ్రీ లక్ష్మిచెన్నకేషవ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని లడ్డు వేలం ,నిమార్జనం..

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27:



కల్వకుర్తి మండలం యంగంపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మిచెన్నకేషవ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 13 రోజులు గణనాథుని కి నిత్యం పూజాలు,భజనలు,కోలాటాలు, బతుకమ్మలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం గణనాథుని లడ్డు వేలంపాటలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి లడ్డు రూ. 75,116 లకు మడెం శ్రీశైలం,మరొక లడ్డు రూ 46,116 లకు మడెం రవీందర్ అందుకున్నారు.ఈ కార్యక్రమంలో చెన్నకేశవ యూత్‌సభ్యులు శేఖర్,సత్యం,రామకిష్టి, యాదగిరి,జగన్,గణేష్,బలస్వామి,చెన్నయ్య,కిరణ్,శ్రీను,రమేష్,జంగయ్య,చంద్రయ్య,అశోక్,వినోద్,శివ శివశంకర్,శ్రీకాంత్,భారత్,నాని,చింటూ,తేజ,గ్రామ యూవకులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీతారాంపురంలో కలుపు మొక్కలు తొలగింపు మీడియా కథనాలకు స్పందించిన మున్సిపల్ అధికారులు





ప్రజల ఫిర్యాదులను పట్టించుకోని మున్సిపల్ అధికారులు

- నివాస గృహాల మధ్య కలుపు మొక్కలు
- ఖాళీ స్థలాల్లో పెరుగుతున్న మురుగు
- నిర్లక్ష్య ధోరణి పట్టించుకోని మున్సిపల్ అధికారులు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27:

జగ్గయ్యపేట పట్టణంలోని సీతారాంపురం నాలుగో వార్డులో నివాస గృహాల మధ్య పెద్ద ఎత్తున ఏపుగ పెరిగిన కలుపు మొక్కలను తొలగించారు. ఈ సమస్యపై మీడియాలో కథనాలు రావడంతో వెంటనే స్పందించిన మున్సిపల్ అధికారులు స్థల యజమాని ద్వారా డోజర్ ని ఏర్పాటు చేసి కంప చెట్లు, కలుపు మొక్కలను పూర్తిస్థాయిలో తొలగింపజేశారు. సమస్యపై మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించడం పట్ల ఆ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఖాళీ స్థలాలలో శాశ్వత పరిష్కారం చూపించాలి**

సీతారాంపురంలో అనేక ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థలాలు లో పెరుగుతున్న కలుపు మొక్కలు, కంప చెట్లను తొలగించడంలో మునిపల్ అదికారులు కారాాచరణ రూపొందించి శుభ్రపరిచే ఏర్పాటు చేయాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. సీతారాంపురంలో ఎక్కువ సంఖ్యలో కార్లు వంటి వాహనాలు పార్కింగ్ స్థలాలు లేక రోడ్లపైన నిలిపి వేయడం వలన రోడ్లు ఇరుకుగా మారి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. దీనిపై ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి ఖాళీ స్థలాలను పార్కింగ్ స్థలాలుగా మార్చే విధంగా స్థల యజమానులతో మాట్లాడి నిర్ణయం తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విధానం వలన కార్ల పార్కింగ్ ఏర్పడటంతో పాటు, ఖాళీ స్థలాలు పరిశుభ్రంగా ఉండే అవకాశం ఉందని స్థానికులు చెప్తున్నారు.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి – కల్లూర్ లో ఘనంగా జయంతి వేడుకలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27:



తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత, తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు కుంటాల మండలంలోని కల్లూర్ గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముధోల్ ఎమ్మెల్యే శ్రీ పవార్ రామారావు పటేల్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన అలుపెరగని పోరాటం, ఆయన చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న అన్యాయాలను, వివక్షను ప్రశ్నిస్తూ తన మంత్రి పదవినే త్యాగం చేసిన గొప్ప మహనీయుడు బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, భాష, సంస్కృతి పరిరక్షణ కోసం ఆయన తన జీవితాంతం అంకితం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ వస్తేనే తన మృతదేహంపై జాతీయ జెండా కప్పాలని, తెలంగాణ రానంత వరకు తన అంత్యక్రియలు చేయవద్దని చెప్పిన గొప్ప త్యాగధనుడు బాపూజీ అని అన్నారు. బాపూజీ చూపిన మార్గం, ఆయన ఆశయాలు నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాపూజీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తోందని, ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాపూజీకి ఘన నివాళులర్పించారు.

## తండోపతండాలుగా శ్రీ వేంకటేశ్వరుని దర్శించుకున్న భక్తులు






కృష్ణా జిల్లా త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27

మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తండోపతండాలుగా బారులు తీరారు. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక

## జగిత్యాల జిల్లా బిజెపి ఎస్టి మోర్చా ఉపాధ్యక్షులుగా కైరే గూడెంకు చెందిన చీపెల్లి నరసయ్య

రాయికల్ త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27

భారతీయజనతా పార్టీ జగిత్యాల జిల్లా ఎస్టి మోర్చా ఉపాధ్యక్షులుగా కైరేగూడెం కు చెందిన చీపెల్లి నర్సయ్య ను నియమించినందుకు పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు అలాగే భారతీయ జనతా పార్టీ కి ఎల్లవేళలా నిబద్దత తో పని చేస్తానని మనవి చేసుకుంటూ గిరిజన సమాజ అభివృద్ధికి తోడు పడుతానని భారతీయజనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ ధర్మపురి అరవింద్ కి జగిత్యాల జిల్లా రాచకొండ యాదగిరి బాబు కి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ భోగ శ్రావణి కి జగిత్యాల జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు బానావత్ తిరుపతి నాయక్ కి. చీపెల్లి నర్సయ్య ను భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా ఎస్టి మోర్చా ఉపాధ్యక్షులు నియమించినందున ధన్యవాదలు తెలిపారు



## కల్లెడ లో తెలుగు పాఠశాల సముదాయ సమావేశము




జగిత్యాల జిల్లా త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27

జగిత్యాల రూరల్, బుగ్గారశీ తెలుగు పాఠశాల సముదాయం కల్లెడ లో జరిగింది. కల్లెడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వరూప రాణి మాట్లాడుతూ నేను పాఠశాలలు సందర్శించినప్పుడు తెలుగు ఉపాధ్యాయులు ఎంతో అంకిత భావంతో, ఆసక్తితో భోధిశీచారు అని అన్నారు. ఆర్ పి లు గిరీష్ కుమార్, అనూజ తెలుగు ఉపాధ్యాయులతో వారి వారి సమస్యలను అడికి తెలుసుకున్నారు. తర్వాత ఫీూ-2 పరీక్ష ఫలితాలపై సమీక్ష, SA పరీక్ష కు సమాయత్తం పై చర్చ జరిగింది. రెమెడియల్ టీచింగ్ గురించి అందరి అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. TLM గురించి అందరి పాఠశాలలలో ఎలా ఉందొ తెలుసుకున్నారు. PRS-2024 సామర్థ్యా.... FA, SA ప్రశ్న పత్రాలు కేవలం పాఠ్యంశాలను సమీక్షించడం, అర్థం చేసుకోవడం, అనవయించడం, విశ్లేశించడం, తార్కికంగా ఆలోచించడం, సమష్యను పరిష్కరించడం, ఆధారాలతో సమాధానం ఇవ్వడం అనేది అసలు విషయం. మార్చ్ లో జరిగే పబ్లిక్ పరీక్ష కై కార్యాచరణ, ప్రభుత్వం నిర్ణయించిన టైమ్ టేబుల్ అనుసరించి, ఉత్తమ ఫలితాలు తీసుకు రావాలని అందరి అభిప్రాయం.

## సిరిసిల్లలో జరిగే ముఖ్యమంత్రి సభకు పెద్ద సంఖ్యలో మహిళాలు తరలిరావాలి.రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..



జగిత్యాల జిల్లా త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27

నెల 30వ తేదీన సిరిసిల్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గశ్రీ నిర్వహించే బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో మహిళలు తరలిరావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మంత్రి అడ్లూరి మెప్మా మహిళలతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని అన్నారు. ఇందులో భాగంగా మహిళా సంఘాలకు పెద్ద మొత్తంలో వడ్డీ లేని రుణాలు ఇవ్వడంతో పాటు ఆర్థికంగా పథకాలను రూపొందించినట్లు మంత్రి తెలిపారు.

మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి వ్యాపార రంగంలో రాణించే విధంగా రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి సిరిసిల్ల సభకు వస్తున్న నేపథ్యంలో పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చి సభను విజయవంతం




చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ గారి పోరాట స్ఫూర్తి నేటి సమాజానికి ఆదర్శం.. .ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

జగిత్యాల జిల్లా త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా జగిత్యాల చింతకుంట వద్ద జగిత్యాల పట్టణ ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ

చాకలి ఐలమ్మ మహిళలలో నింపిన స్ఫూర్తి చాలా గొప్పది. తెలంగాణ మహిళ విశ్వ విద్యాలయానికి ఐలమ్మ పేరు పెట్టడం జరిగింది.

అణగారిన వర్గాలకు విద్య తోనే సమాజం లో గుర్తింపు సాధ్యం అని,మహిళా విశ్వ విద్యాలయానికి ఐలమ్మ పేరు పెట్టడం జరిగింది అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం. 200 కోట్ల తో



యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు శర వేగంగా జరుగుతున్నాయని అన్నారు.అన్ని వర్గాల అభివృద్ధి కి కృషి చేస్తా అని,ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు...

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య,కమిషనర్ సత్య ప్రణవ్,ఏఎంసీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్,టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ ఏఎంసీ చైర్మెన్



నక్కల రవీందర్ రెడ్డి,దామోదర్ రావు,కౌన్సిలర్ లు పంబాల సుజాత రాము, బొల్లరపు స్వప్న గిరీదర్ ,బదుగు పద్మ రాజేందర్, జ్ఞానేశ్వర్, దుమాల రాజ్ కుమార్ ,పిట్ట ధర్మరాజు,చీటి లక్ష్మీ నారాయణ ,శ్రీనివాస్,

ఆయుబ్ ఖాన్, అఫ్రోజ్,కూతురు శేఖర్,రజక సంఘం అధ్యక్షులు పోషాలు ,కార్యదర్శి లక్ష్మీ నారాయణ ఉప అధ్యక్షులు పెద్దింటి లక్ష్మణ్ కోశాధికారి లక్ష్మీ నారాయణ నాయకులు పెద్దింటి రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు ప్రభుత్వం కృషితెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

రాయికల్ త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ అన్నారు. ఆయన ఆశయాలు, సేవలను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు.

ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు,స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా పరితపించిన తొలితరం ఉద్యమ నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 111వ జయంతి సందర్భంగాజగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ .

తెలంగాణ సమాజానికి కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలకు తగిన గుర్తింపు కల్పించే దిశగా చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హ్యాండ్ లూమ్,టెక్స్టైల్ యూనివర్శిటీ కి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు ప్రకటించడం జరిగింది.

కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును ప్రభుత్వ కార్యక్రమాలు,సంస్థల ద్వారా చిరస్థాయిగా నిలిపే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆయన ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ముందుకు సాగుతోందని డా. సంజయ్ కుమార్ తెలిపారు.

మహాత్మా గాంధీ తర్వాత బాపూజీ గా కొండా లక్ష్మణ్ బాపూజీ నీ పిలుస్తాం అని అన్నారు.

జగిత్యాల నియోజకవర్గం లో అన్ని కుల సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి,కమిషనర్ మనోహర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, వైస్ చైర్మన్ సౌజన్య శ్రీదర్ రెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోర హన్మండ్లు,వైస్ చైర్మన్ రమాదేవి, పాక్స్ చైర్మెన్ ఏనుగుమల్లారెడ్డి,పద్మశాలి సంఘం అధ్యక్షులు రాజేశం,కౌన్సిలర్ లు కో ఆప్షన్ సభ్యులు సర్పంచులు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ ఆదహళ్లి జగదీశ్ ఆదేశాల మేరకు చిలకలూరిపేట టౌన్‌లోని బ్లాక్ స్పాట్స్, హాట్ స్పాట్స్ వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు జిగ్‌జాగ్ బ్యారికేడింగ్లను ఏర్పాటుచేసిన అర్బన్ సీఐ రమేష్

పల్నాడు జిల్లా చిలకలూరిపేట త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27

పట్టణంలోని అన్ని హాట్ స్పాట్స్ వద్ద దశలవారీగా భద్రతా చర్యలు చేపడుతున్న పోలీసులురోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని పోలీసుల సూచనద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అవగాహనడ్రంక్ అండ్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని, కార్లలో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని అర్బన్ జ× రమేష్ సూచించారుబ్లాక్ స్పాట్స్, హాట్ స్పాట్స్‌ను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన పోలీసులుప్రమాదాల నివారణకు ప్రాపర్ లైటింగ్, బ్యారికేడింగ్, TMB\T తదితర భద్రతా




ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడి

రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి

హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చని పోలీసుల సూచన

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని చిలకలూరిపేట అర్బన్ సీఐ రమేష్ ప్రజలకు సూచించారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, వాహనాలను నియంత్రిత వేగంతో నడపడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు

## డీఎస్సీ నిరసనలపై అక్రమ కేసులు, అర్ధరాత్రి అరెస్టులను ఆపాలి - విజయవాడ సీపీ కార్యాలయంలో వైసీపీ వినతి

పల్నాడు జిల్లా చిలకలూరిపేట త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27

విజయవాడ శాప్ కార్యాలయం వద్ద ఈనెల 21న నిర్వహించిన శాంతియుత డీఎస్సీ నిరసనలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు, అర్ధరాత్రి అరెస్టులను వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీ నేతలు విజయవాడ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో డీసీపీ సరిత గారికి వినతిపత్రం అందజేశారు.

నిరుద్యోగుల గొంతు నొక్కడం సరికాదని, ప్రశ్నించిన వారిపై కేసులు, అరెస్టులతో



భయపెట్టలేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీ అంశంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని, శాంతియుతంగా నిరసన తెలిపిన నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగులు, దివ్యాంగులపై జరిగిన దాడులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అర్ధరాత్రి అరెస్టులు, పోలీస్ స్టేషన్లలో వేధింపులు, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసే చర్యలను తక్షణమే ఆపాలని కోరారు. ముఖ్యంగా వైఎస్సార్‌సీపీ నేతలపై సెక్షన్-307 తో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పోలీసుల వైఖరిలో మార్పు రాకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

## జగిత్యాల మాజీ కౌన్సిలర్ బాలే శంకర్ లత మనుమని పుట్టినరోజు వేడుకకు హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, అడువాల జ్యోతిలక్ష్మణ్

జగిత్యాల జిల్లా త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27

జగిత్యాల పట్టణ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ బాలే శంకర్ లత మనుమని పుట్టిన రోజు వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

వెంట మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, జగిత్యాల కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు మన్సూర్ బాయ్, కౌన్సిలర్ షకీల్ మాజీ కౌన్సిలర్ పంబల రాము, బొడ్ల జగదీశ్,



మల్లికార్జున్,మున్నాభాయ్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సోమవారం ,సెప్టెంబర్,28, 2026

www.trinetnews.com

## మెగా యూత్ ఫోర్స్ ఉమ్మడి గుంటూరు జిల్లా జాయింట్ కన్వీనర్‌గా గాజుల అనిల్ నియామకంపై చిలకలూరిపేట మెగా అభిమానుల్లో హర్షం

పల్నాడు జిల్లా చిలకలూరిపేట
ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27

చిలకలూరిపేటకు చెందిన మెగా అభిమాని గాజుల అనిల్ మెగా యూత్ ఫోర్స్ ఉమ్మడి గుంటూరు జిల్లా జాయింట్ కన్వీనర్‌గా నియమితులైన సందర్భంగా పలువురు మెగా అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.
చిలకలూరిపేటలో గత కొన్ని సంవత్సరాలుగా మెగా కుటుంబానికి చెందిన హీరోల సినిమాలు విడుదలైన ప్రతి సారి తనదైన శైలిలో మెగా అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపడంలో గాజుల అనిల్ కీలక పాత్ర పోషిస్తున్నారు. మెగా హీరోల పట్ల తన అభిమానాన్ని కార్యక్రమాల రూపంలో చాటుకుంటూ అభిమానులను ఏకం చేయడంలోనూ ఆయన చురుకుగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో మెగా యూత్ ఫోర్స్ ఉమ్మడి గుంటూరు జిల్లా జాయింట్ కన్వీనర్‌గా గాజుల అనిల్‌కు బాధ్యతలు అప్పగించడం పట్ల చిలకలూరిపేట మెగా అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పదవితో మెగా అభిమానుల కోసం మరింత ఉత్సాహంగా పనిచేయాలని



ఆకాంక్షిస్తూ పలువురు అభిమానులు ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## చిలకలూరిపేటలో అత్యాధునిక 'ప్రైమ్ సీటీ సెంటర్' ప్రారంభం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



పల్నాడు జిల్లా చిలకలూరిపేట ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27

చిలకలూరిపేట:పట్టణంలోని మారేళ్ళవారి వీధిలో డాక్టర్ జి. జ్యోతి రాజ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ప్రైమ్ సీటీ సెంటర్'ను స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి సిటీ స్కాన్ సెంటర్‌ను లాంఛనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ.. 'ఖచ్చితమైన ఇమేజింగ్ -- మెరుగైన సంరక్షణ' (ప్రెసిషన్ Imaging, Better Care) అనే నినాదంతో చిలకలూరిపేటతో పాటు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యాధునిక సాంకేతికతతో కూడిన వైద్య నిర్ధారణ సేవలను అందుబాటులోకి తేవడం అభినంద నీయమన్నారు. ఆధునిక సీటీ స్కాన్ సేవలు అందుబాటులోకి రావడం వల్ల స్థానికులకు అత్యవసర సమయాల్లో ఇతర నగరాలకు వెళ్లే శ్రమ తప్పుతుందని పేర్కొన్నారు.
సెంటర్ యాజమాన్యం మాట్లాడుతూ.. స్థానిక ప్రజలకు అత్యంత నాణ్యమైన, నమ్మదగిన మరియు వేగవంతమైన వైద్య నిర్ధారణ సేవలను అందించడమే తమ ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ జి. జ్యోతి రాజ్, డాక్టర్ విజయ్ కృష్ణ, డాక్టర్ రాజా రమేష్, డాక్టర్ జి. సమర్థ, డాక్టర్ అమర్, డాక్టర్ ముప్పాళ్ళ హనుమంతరావు, డాక్టర్ బల రామకృష్ణ తేజస్వీలతో పాటు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు సమద్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ రఫాని, నాయకులు అజారుద్దీన్, కందుల రమణ, పిల్లి కోటి,

## పల్నాడు జిల్లాలో చోరీ కేసుల ఛేదింపు

చిలకలూరిపేట ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27

పల్నాడు జిల్లాలో చోరీ కేసులను పోలీసులు ఛేదించారు.
చోరీ కేసుల దర్యాప్తు, నిందితుల అరెస్టుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు.
ఎడ్లపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన చోరీ కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.
ఎడ్లపాడు, నాదెండ్ల, చిలకలూరిపేట పోలీస్‌స్టేషన్ల పరిధిలో జరిగిన మొత్తం నాలుగు చోరీ కేసులను పోలీసులు ఛేదించారు.
నిందితుల నుంచి 362 గ్రాముల బంగారు ఆభరణాలు, 5.9 కిలోల వెండి ఆభరణాలు, రూ.1.02 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
సీసీటీవీ ఫుటేజీలు, ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలిస్తూ పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించారు.
నిందితులను విచారించగా మరికొన్ని చోరీ కేసులకు సంబంధించిన వివరాలు కూడా వెలుగులోకి వచ్చినట్లు ఎస్పీ జగదీష్ తెలిపారు.
చోరీ చేసిన సొత్తును విక్రయించేందుకు నిందితులు



ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు.
ఇప్పటికే కొంత చోరీ సొత్తును రికవరీ చేసినప్పటికీ, మరికొంత బంగారం రికవరీ కావాల్సి ఉందని ఎస్పీ తెలిపారు.
చోరీ కేసులను సాంకేతిక ఆధారాలతో వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ జగదీష్ అభినందించారు.

## గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల చలో విజయవాడలో అరెస్టుల పర్వం..!

పల్నాడు జిల్లా చిలకలూరిపేట ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27

ఇప్పటికే వందమంది అరెస్ట్.. ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఇద్దరు యూనియన్ నేతలపై ప్రభుత్వం వేటు.విజయవాడ దర్నా చౌక్ భారీ పోలీసు బందోబస్తు, ఆందోళనకు పోలీసులు అనుమతి నిరాకరణ
ధర్నా చౌక్ కు వచ్చిన ఉద్యోగులను అరెస్టు చేస్తున్న పోలీసులు.
విజయవాడ వెళ్లేందుకు అనుమతి లేదని ఇప్పటికే స్పష్టం చేసిన అధికారులు.విజయవాడ వెళ్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని ఉద్యోగుల గ్రూపులో అధికారులు హెచ్చరిక.



## వైభవోపేతంగా శ్రీ వేంకటేశ్వరుని ఊంజల సేవ...



కృష్ణా జిల్లా ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27

భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో



ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ ఊంజల సేవను వైభవోపేతంగా చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

## గుడివాడభీమేశ్వరస్వామిఆలయంలోశరన్నవరాత్రమహోత్సవాలు....ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

కృష్ణాజిల్లా ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27

అక్టోబర్ 11 నుండి 21 వరకు 11 రోజుల పాటు శరన్నవరాత్రిమహోత్సవాలు...గుడివాడ ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిర్వహించాలి:ఎమ్మెల్యే రాము వేడుకల్లో పాల్గొని భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి....అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలంతాసుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలి...అమ్మవారి ఆశీస్సులతో ఈ ఏడాది శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరగాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు.
గుడివాడలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించనున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదివారం ఆవిష్కరించారు.
గుడివాడ ప్రజా వేదిక కార్యాలయంలో ఆలయ ఈవో కందుల గోపాలరావు, అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే రాము ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం కూటమి నాయకులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు.
కార్యక్రమం ప్రారంభంలో వేద పండితులు ఎమ్మెల్యే రాముకు వేద ఆశీర్వచనాలు



అందించారు. అమ్మవారి శేష వస్త్రంతో ఎమ్మెల్యే రామును సత్కరించారు.
ఈ సందర్భంగా అక్టోబర్ 11వ తేదీ నుంచి 21వ తేదీ వరకు శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న శరన్నవరాత్రి మహోత్సవాల కార్యక్రమాలను ఈవో కందుల గోపాలరావు ఎమ్మెల్యే రాముకు వివరించారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించనున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న ఏర్పాట్లపై చర్చించారు.
అనంతరం ఎమ్మెల్యే రామ మాట్లాడుతూ...
శరన్నవరాత్రి మహోత్సవాలు కేవలం ఒక ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదని, గుడివాడ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా ఉత్సవాలను నిర్వహించాలన్నారు.
అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.
భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఉత్సవ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతకు ప్రాధాన్యత ఇస్తూనే అందరికీ సౌకర్యవంతంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సూచించారు.
అమ్మవారి ఆశీస్సులతో గుడివాడలో శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరగాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. అమ్మవారి ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.
అమ్మవారి ఆశీస్సులతో గుడివాడ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. ప్రజలందరిపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కందుల గోపాలరావు, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, విశ్వనాథ్, సునీత,అభివృద్ధి కమిటీ సభ్యులు, వేద పండితులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భైంసా గణేష్ నగర్ లో మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్తాత్రి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

భైంసా, వార్త లోకం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27

భైంసా పట్టణంలోని గణేష్ నగర్ లో కొలువుదీరిన మున్నూరుకాపు సంఘం గణేష్ మండపం వద్ద మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్తాత్రి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా భక్తులకు, స్థానిక ప్రజలకు అన్నప్రసాదాన్ని అందజేశారు. అన్నదానం మహాదానం అనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.
ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్తాత్రి మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. భక్తులకు సేవ చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని హామీ ఇచ్చారు.









ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గణేష్ మండపం వద్ద భక్తిశ్రద్ధలతో కూడిన వాతావరణం నెలకొంది.
ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు తోట రాము, మున్నూరుకాపు సంఘం కార్యవర్గ సభ్యులు, గణేష్ మండలి సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో

## భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ గారి పోరాట స్ఫూర్తి నేటి సమాజానికి ఆదర్శం.. ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

జగిత్యాల జిల్లా ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా జగిత్యాల చింతకుంట వద్ద జగిత్యాల పట్టణ ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ
చాకలి ఐలమ్మ మహిళలలో నింపిన స్ఫూర్తి చాలా గొప్పది.
తెలంగాణ మహిళ విశ్వ విద్యాలయానికి ఐలమ్మ పేరు పెట్టడం జరిగింది.
అణగారిన వర్గాలకు విద్య తోనే సమాజం లో గుర్తింపుసాధ్యంఅని,మహిళా విశ్వ విద్యాలయానికి ఐలమ్మ పేరు పెట్టడం జరిగింది అని అన్నారు.
తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం. 200 కోట్ల తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు శర వేగంగా జరుగుతున్నాయని అన్నారు.
అన్ని వర్గాల అభివృద్ధి కి కృషి చేస్తా అని,ఐలమ్మ



ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు...ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య,కమిషనర్ సత్య ప్రణవ్,ఏఎంసీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్,టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ ఏఎంసీ చైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి,దామోదర్ రావు,
కౌన్సిలర్ లు పంబాల సుజాత రాము, బొల్లరపు స్వప్న గిరీదర్ ,ఐదుగు పద్మ రాజేందర్, జ్ఞానేశ్వర్,
దుమాల రాజ్ కుమార్ ,పిట్ట ధర్మరాజు,చీటి లక్ష్మీ



నారాయణ ,శ్రీనివాస్,
ఆయుబ్ ఖాన్, అఫ్రోజ్,కూతురు శేఖర్,రజక సంఘం అధ్యక్షులు పోషాలు ,కార్యదర్శి లక్ష్మీ నారాయణ ఉప అధ్యక్షులు పెద్దింటి లక్ష్మణ్ కోశాధికారి లక్ష్మీ నారాయణ నాయకులు పెద్దింటి రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ఘన నివాళులు






జగిత్యాల జిల్లా ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27

తెలంగాణ మహిళా చైతన్యానికి ప్రతీక, సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, కాంగ్రెస్ నాయకురాలు ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ఘన నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ కేవలం ఒక వ్యక్తి కాదని, అణచివేతపై పెల్లుబికిన తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. తన హక్కుల కోసం ధైర్యంగా తిరగబడి, దొరల పెత్తనానికి వ్యతిరేకంగా పోరాడి, రైతులు, పేదలు, మహిళల హక్కుల కోసం నిలిచిన వీరనారి ఐలమ్మ అని కొనియాడారు.
రైతులు, పేదలు, మహిళల సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రస్థానంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు.
ఐలమ్మ గారి త్యాగాలను, పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ప్రజల కోసం మరింత అంకితభావంతో పనిచేయాలని జ్యోతి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయురాలు చాకలి ఐలమ్మకు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.

ట్రైనెట్ న్యూస్
సోమవారం ,సెప్టెంబర్,28, 2026
www.trinetnews.com

## సామర్లకోట మండలం ముంపు ప్రాంతాల్లో పంట పొలాలు,కాలువ లను పరిశీలించి,రైతుల తో మాట్లాడిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్





(సామర్లకోట, సెప్టెంబర్ 27, ట్రైనెట్ న్యూస్,

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సామర్లకోటమండలంలోని ెంకటకృష్ణారాయపురం గ్రామంలో పర్యటించి,భారీ వర్షాల కారణంగా ముంపు నకు గురైన పంట పొలాల ను పరిశీలించారు. ఏలేరు నీటికి వర్షపు నీరు తోడవడం తో పాటు, అచ్చుతాపుత్రయం వద్ద నీరు ముందుకు వెళ్లకుండా గుర్రపు డెక్క తో బ్లాక్ అవడంతో పంట పొలాలన్నీ పూర్తిగా నీట మునిగినట్లు రైతులు కలెక్టర్ గారికి వివరించారు.ఈ సమస్యపై స్పందించిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అచ్యుతాపుత్రయం వద్ద పేరుకుపోయినగుర్రపు డెక్కను తొలగిస్తున్నామని, నీటి ప్రవాహం యథావిధిగా కొనసాగేలా తగిన చర్యలు తీసుకుంటామని అక్కడికి వచ్చిన రైతులకు భరోసా కల్పించారు.అనంతరం వెంకట కృష్ణా పురం గ్రామ సమీపంలోని పశ్చిమ ఏలేరు కాలువగట్టుపరిస్థితినిజిల్లా కలెక్టర్ పరిశీలించారు. కాలువ గట్టును పటిష్ఠపరచడానికి రైతులు ప్రతి ఏటా భారీగా ఖర్చు పెడుతున్నారని, దీనికి ఒక శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు కలెక్టర్ గారిని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. జిల్లా అధికార యంత్రాంగం పరంగా రైతులకు అండగా ఉంటామన్నారు. గట్టు పనులకు సంబంధించి ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, త్వరలోనే ఆ పనులు ప్రారంభిస్తామని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.ఈ పర్యటనలో భాగంగా అనంతరం వేట్లపాలెం గ్రామంలోని నీటిపారుదల తూము (ఇరిగేషన్ లాక్) పరిస్థితిని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసు కుని తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి పి. కృష్ణమూర్తి, తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి,మండల ప్రత్యేక అధికారి,వ్యవసాయ శాఖ అధికారి ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.కోటి వ్యయంతో వివిధ అభివృద్ధి వార్డుల్లో నిర్మాణం చేపట్టిన డ్రైనేజీలు, రోడ్లకు ప్రారంభోత్సవ కార్యక్రమం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి

(పెద్దాపురం, సెప్టెంబర్ 27, ట్రైనెట్ న్యూస్,

పెద్దాపురం పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని స్థానిక శాసనసభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు తెలిపారు.ఆదివారం పెద్దాపురం పట్టణంలోని పలు వార్డుల్లో నిర్మాణం చేపట్టిన డ్రైనేజీలు, రోడ్లకు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సుమారు రూ.కోటి వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్న రాజప్ప, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు కొబ్బరికాయ కొట్టి పనులను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడమే ప్రధాన లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.పెద్దాపురం పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, పట్టణాన్ని మరింత సుందరంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని వారు తెలిపారు.అభివృద్ధి పనులు పూర్తికావడంతో ఆయా ప్రాంతాల ప్రజలకు రాకపోకలు, పారిశుధ్యం విషయంలో ఇబ్బందులు తొలగనున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్,పోలమరశెట్టి సత్తిబాబు,లక్ష్మణ్ దివాకర్,వంగలపూడి సతీష్, లువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.







## మీడియా మిత్రులతో పిఠాపురం సీఐ ఆత్మీయ సమావేశం.



పిఠాపురం,సెప్టెంబర్ 27, ట్రైనెట్ న్యూస్

'పిఠాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.వి.వి. సత్యనారాయణ ఆదివారం మీడియా ప్రతినిధులతోఆత్మీయసమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణం, పరిసర ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను మీడియా ప్రతినిధులు సీఐ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా సమస్యలు, శాంతిభద్రతలు, ట్రాఫిక్ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ప్రజలకు సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మీడియా ప్రతినిధులు కోరారు. వారు ప్రస్తావించిన అంశాలను సీఐ సత్యనారాయణ సానుకూలంగా పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖతో పాటు మీడియా సహకారం కూడా కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం పట్టణ ఎస్ఐ మణికుమార్ , రూరల్ ఎస్ఐ జాన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధిత చిన్నారికి 50,000 రూపాయలు ఆర్థిక భరోసా



యజ్ఞ న్యూస్ తాళరేవు సెప్టెంబర్ 27,
యజ్ఞ న్యూస్ :

కాకినాడ జిల్లా జి వేమవరం గ్రామానికి చెందిన సత్తిరాజు మల్లిక దంపతుల రెండున్నరేళ్ల చిన్నారి హాసిని క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ అగనంపూడి లోని హోమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్ నందు ట్రీట్మెంట్ పొందుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం మన భరోసా దృష్టికి రాగా నేరుగా హాస్పిటల్ కి వెళ్ళి నిజ నిర్ధారణ చేసి భరోసా కుటుంబ సభ్యులు, దాతలు సహకారంతో 50,000 రూపాయలు సేకరించి అగనంపూడి వెళ్లి పాప తల్లిదండ్రులకు అందజేయడం జరిగింది

అలాగే 25కేజీల రైస్ బ్యాగ్ నెలకి సరిపడా కిరాణా సామాగ్రి అందజేయడం జరిగింది పాప తల్లిదండ్రులు భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో భరోసా వ్యవస్థాపకులు శేషారెడ్డి, ప్రెసిడెంట్ జి ఎస్ ఎన్ సతీష్, సభ్యులు నాగబాబు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు..

## ఘనంగా జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు.. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే లక్ష్యం..





పిఠాపురం, సెప్టెంబర్ 27, ట్రైనెట్ న్యూస్,

విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు కొత్త ఆవిష్కరణల వైపు వారిని ప్రోత్సహించేందుకు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు ఆదివారం పిఠాపురంలోని రాజీవ్ గాంధీ మున్సిపల్ హైస్కూల్‌లో ఘనంగా జరిగాయి. జెవివి కాకినాడ జిల్లా అధ్యక్షుడు కేఎంఎంఆర్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు కాదా వెంకటరమణ, డాక్టర్ పీఎస్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.విద్యార్థులు తమ ఆలోచనలు సమాజానికి ఉపయోగపడేలా కృషి చేయాలని, సృజనాత్మకతను పెంపొందించుకుని కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని వారు సూచించారు. పోటీ తత్వాన్ని పెంపొందించుకోవడానికి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 'జనవిజ్ఞాన వేదిక ప్రయోగాలతో శాస్త్రీయ దృక్పథం' పుస్తకాన్ని ఆవిష్కరించారు.జిల్లా వ్యాప్తంగా 37 బృందాలకు చెందిన 111 మంది విద్యార్థులు చెకుముకి టెస్ట్, ఆడియో విజువల్ రౌండ్, ర్యాపిడ్ రౌండ్‌లలో పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో పెదపూడి గాంధీ మెమోరియల్ ప్రభుత్వ పాఠశాల ప్రథమ స్థానం, బీబీఆర్ హైస్కూల్ సామర్లకోట, జిల్లా పరిషత్ హైస్కూల్ ఏ.కొత్తపల్లి, తొండంగి పాఠశాలలు తదుపరి స్థానాల్లో నిలిచాయి. ప్రైవేట్ పాఠశాలల విభాగంలో తుని శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ ప్రథమ స్థానం, పిఠాపురం భాష్యం స్కూల్ ద్వితీయ స్థానం, కాకినాడ రూరల్ ఆదిత్య టాలెంట్ స్కూల్ తృతీయ స్థానం సాధించాయి.ప్రథమ స్థానంలో నిలిచిన పాఠశాలలు రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో పాల్గొంటాయని జిల్లా చెకుముకి కన్వీనర్ జీహెచ్‌పీఎస్ వర్మ తెలిపారు. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సలీమ సపర్ణ, వి.సత్యనారాయణ రెడ్డి, వి.శ్రీరామారావు విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జెవివి సమితి కన్వీనర్ సీహెచ్‌యూఆర్ మంగతాయారు, ఎన్.వి.పద్మావతి, పిఠాపురం జెవివి అధ్యక్షుడు సూరిబాబు, కార్యదర్శి ఉదయ్, పావని, జెవివి నాయకులు బాలాజీ, ఎన్.సూర్యనారాయణ, కన్నబాబు, బత్తుల సుబ్రమణ్యం, తాతారావు, వి.సూర్యనారాయణ, నానిబాబు, శ్రీను, కోటి తదితరులు పాల్గొన్నారు.

## జల్దాం-కత్తిపూడి బైపాస్ రహదారి నిర్మించాలి -మైనింగ్ భారీ వాహనాల నుంచి 13 గ్రామాల ప్రజలకు విముక్తి కల్పించాలి

**-భారీ వాహనాలతో ప్రతి రోజు నరకయాతన..**
**--ప్రజల భద్రతకు తక్షణ చర్యలు చేపట్టాలి..**
**--శంఖవరం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మేకల కృష్ణ, ఉపాధ్యక్షుడు గునపర్తి అపురూప్, బిజెపి నాయకుడు చిలుకూరి రామ్ కుమార్**



ట్రైనెట్ న్యూస్, శంఖవరం

రౌతులపూడి మండలం జల్దాం నుంచి శంఖవరం మండలం కత్తిపూడి వరకు బైపాస్ రహదారి నిర్మించి మైనింగ్ భారీ వాహనాల రాకపోకల నుంచి 13 గ్రామాల ప్రజలకు విముక్తి కల్పించాలని డిమాండ్ చేస్తూ శంఖవరంలో శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో శాంతియుత రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి.ఈ నెల 25 నుంచి 29వ తేదీ వరకు దీక్షలు చేపడుతున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు.దీక్షా శిబిరాన్ని బీజేపీ నాయకుడు చిలుకూరి రాంకుమార్ బీజేపీ శ్రేణులతో కలిసి సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం అధ్యక్షుడు మేకల కృష్ణ,ఉపాధ్యక్షుడు గునపర్తి అపురూప్,బీజేపీ నాయకుడు చిలుకూరి రాంకుమార్ మాట్లాడుతూ మైనింగ్ భారీ వాహనాల రాకపోకలతో 13 గ్రామాల ప్రజలు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాన రహదారిపై భారీ వాహనాలు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుండటంతో ప్రజలు భయాందోళనల మధ్య ప్రయాణించాల్సి వస్తోందన్నారు.ముఖ్యంగా విద్యార్థులు,వృద్ధులు,ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.జల్దాం నుంచి కత్తిపూడి వరకు బైపాస్ రహదారి నిర్మిస్తే మైనింగ్ భారీ వాహనాలను గ్రామాల వెలుపల నుంచి మళ్లించే అవకాశం ఉంటుందని,తద్వారా 13 గ్రామాల ప్రజలకు ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం కలుగుతుందని తెలిపారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం బైపాస్ రహదారి నిర్మాణానికి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ నెల 29వ తేదీలోగా బైపాస్ రహదారి నిర్మాణంపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పర్వత రామకృష్ణ,పగడాల మోహన్ సన్యాసిరావు,గుద్దాటి నాగేశ్వరరావు,బుర్రా వీర వెంకట సత్యనారాయణ,బొమ్మిడి సత్యనారాయణ,రేలంగి వెంకట సత్యనారాయణ,మొగలి శ్రీను,ములికి అప్పారావు రాధాకృష్ణ సేవా సంఘం కమిటీ వారు వారు రాయవరం ఎక్స్ సర్పంచ్ దేవర శ్రీను మైదాన రఘు గొంప లావరాజు శివ పాల్గొనడం జరిగింది



## కడపలో28,29,30తేదీల్లోసీపీఐ రాష్ట్రస్థాయి ప్లీనరీ సమావేశాలు జంగాల అజయ్ కుమార్



గుంటూరు , సెప్టెంబర్ 27, ట్రైనెట్ న్యూస్,

సీపీఐ రాష్ట్రస్థాయి ప్లీనరీ సమావేశాలను కడప నగరంలో ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం గుంటూరు సిపిఐ కార్యాలయం మల్లయ్య లింగం భవన్ లో ఆయన మాట్లాడారు. 28వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశాల్లో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శులు కె.రామకృష్ణ, పల్లా వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని జంగాల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడాలని, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు ఎన్నికల కమిషన్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. కడపలో జరిగే ప్లీనరీ సమావేశాల్లో ప్రజా సమస్యలు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ఆటో కార్మికుల సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ పోరాటాలను మరింత ముందుకు తీసుకెళ్తుందని జంగాల అజయ్ కుమార్ స్పష్టం చేశారు.

## ప్రజాసేవలో ముందుండటం అభినందనీయం తాళ్ళ వెంకటేష్ యాదవ్,





ట్రైనెట్ న్యూస్,, సెప్టెంబర్, 27,

ప్రజాసేవే లక్ష్యంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ విజేత స్కూల్ అధినేత శ్రీహరి ఆధ్వర్యంలో గుంటూరులో మెగా హెల్త్ అండ్ బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై రక్తదానం, ఆరోగ్య సేవల ప్రాధాన్యతను వివరించారు.

ఈ సందర్భంగా శ్రీహరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ విజేత డెంటల్ కేర్ను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ వెంకటేష్ యాదవ్, శ్రీ వల్లూరి జయ ప్రకాష్ ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు డెంటల్ కేర్ను ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. అలాగే తాళ్ళ వెంకటేష్ యాదవ్, వల్లూరి జయ ప్రకాష్, గాదె వేంకటేశ్వర రావు, ఎస్పీ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో ఉండేలా రక్తదాన కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అవసరమని తెలిపారు. సేవా కార్యక్రమాలకు ప్రజలు, యువత ముందుకు రావాలని

పిలుపునిచ్చారు.మెగా హెల్త్ అండ్ బ్లడ్ డొనేషన్ క్యాంప్‌కు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సోమవారం ,సెప్టెంబర్,28, 2026
www.trinetnews.com

# శ్రీ శ్రీ తాళమ్మ ఆలయంలో అమ్మవారికి విశేష పూజాలు




గూడూరు, నెల్లూరు జిల్లా: ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27:

గూడూరు పట్టణ శివారులో వెలసిన గ్రామదేవత శ్రీశ్రీ తాళ్లమ్మ అమ్మవారి ఆలయంలోప్రత్యేకపూజలునిర్వహించారు . గూడూరు పట్టణం, పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్న భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులకు దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి, ఉషారాణి కుటుంబ సభ్యులు ఉభయ దాతలుగా వ్యవహరించి ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాలను శ్రీశ్రీ తాళమ్మ దేవస్థాన అభివృద్ధి కమిటీ నిర్వాహకులు పర్యవేక్షించారు.

## ఉప సర్పంచ్ ల ఫోరంరాష్ట్ర ఉపాధ్యక్షులు గనవేనినందిని మల్లేష్ యాదవ్ నుపరామర్శించిన ఏ ఎన్ ఎన్ పార్సిల్ వైస్ చైర్మన్ హిమవంత రావ్

రాయికల్ ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27:

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం రేగుంట గ్రామ ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గనవేని నందిని మల్లేష్ యాదవ్ తండ్రి మల్లయ్య ఇటీవల మరణించగా నేడు రేగుంటలో మల్లయ్య చిత్ర పటానికి పూలు మాల వేసి నివాళు లర్పించి మల్లేష్ యాదవ్ కుటుంబ సభ్యులనుపరామర్శించిప్రగాఢసానుభూతి ని తెలిపిన సాయయ్యప్ప ట్రస్ట్ వైస్ చైర్మన్ ఏ ఎన్ ఎల్ పార్సిల్ వైస్ చైర్మన్ హిమావంత రావ్.. అయన వెంట



పుట్కమ్ రాజారెడ్డి, మాజీ సర్పంచ్ కుందేళ్ల నర్సయ్య, ఇట్టేడి సంజీవ్ రెడ్డి, కాటిపల్లి రవీందర్, సామ లక్పతి రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యలే ఎజెండాగా.. ప్రతి గడపకూ వైఎస్ఆర్ సీపీ నేతలు




: జగ్గయ్యపేట: పట్టణంలోని 23వ వార్డు మంగళ బజార్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 15వ రోజుగడపగడపకు ప్రజా పోరుబాట కార్యక్రమాన్నిశనివారంసాయంత్రం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈసందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారిసమస్యలనుఅడిగితెలుసుకున్నారు.స్థానికంగా నెలకొన్న సమస్యలు, ప్రజలకుఎదురవుతున్నఇబ్బందులపై ప్రజలతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

ప్రజలసమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం,వారితరఫున ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేయడమే గడపగడపకు ప్రజాపోరుబాటకార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, 23వవార్డుఅధ్యక్షుడు షేక్ ఫయాజ్, గుంజ రోశయ్య, భోగ్యం నవీన్, తదితర వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో ఇద్దరి మృతి: బాధిత కుటుంబానికి 50 వేల ఆర్థిక సాయం అందించిన గుండ్రెడ్డి శివ



ట్రైనెట్‌న్యూస్,సెప్టెంబరు27

ఆపదలో ఉన్నవారికి "నేనున్నానంటూ" అండగా నిలిచే దాతృత్వ హృదయుడు గుండ్రెడ్డి శివ మరోసారి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఇటీవల చెరువు ఉప్పరపాలెం గ్రామానికి చెందిన ఓ మహిళ మరియు ఆమె కుమారుడు ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి (కరెంట్ షాక్) గురై అక్కడికక్కడే మృతి చెందిన సంగతి విదితమే. ఈ దారుణ ఘటన గురించి తన అనుచరుల ద్వారా తెలుసుకున్న శివ తీవ్రంగా చలించిపోయారు. సమాచారం అందుకున్న మరుక్షణమే బాధిత కుటుంబం వద్దకు చేరుకుని వారిని పరామర్శించి, ఓదార్చారు. ఈ కష్ట సమయంలో వారికి తన వంతు బాధ్యతగా ?50,000 (యాభై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు చింతా కిషోర్ కుమార్, వుసా రాంబాబు, అలాగే బాపట్ల బ్రదర్స్ తరఫున భాస్కర రాజు, జీణ ప్రసాద్, రాధాకృష్ణ, రమేష్, చాన్ రెడ్డి, దీపక్, నవీన్ మరియు పలువురు ముఖ్య నాయకులు, అనుచరులు పాల్గొన్నారు. గుండ్రెడ్డి శివ చేసిన ఈ తక్షణ సాయం పట్ల స్థానిక ప్రజలు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పెద్దవంగర మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు

## చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన డాక్టర్ కూరపాటి రమేష్. రాధిక

మహబూబాబాద్ జిల్లా ట్రైనెట్‌న్యూస్,సెప్టెంబరు27

మండల కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఇంటెలెక్చ్యువల్ ఫోరమ్ కన్వీనర్ డాక్టర్ కూరపాటి రమేష్. ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ ఇంటెలెక్చ్యువల్ ఫోరమ్ కోఆర్డినేటర్ డాక్టర్ కూరపాటి రాధిక.తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శి, మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు రాపోలు శ్రీనివాస్ పాల్గొన్నారు.డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను కొని యాడినారు. స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమకారుడు గా నీలిచి బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలంతా సంఘటితమై బీసీల హక్కులను వినియోగించుకోవాలని బీసీ ఒక్కతాటి పైకి రావాలని బీసీల ఐక్యత వర్ధిల్లాలని తెలియజేసినారు.ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ జిల్లా బీసీ ఇంటెలెక్చ్యువల్ ఫోరం కోఆర్డినేటర్ ఎదునూరి శ్రీనివాస్, మండలం పద్మశాలి సంఘ , గౌరవ అధ్యక్షులు గుల్లపల్లి సదానందం,వడ్డె కొత్త పల్లి గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల రాజు, గుడ్ల రమేష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుమ్మరి రామ్మూర్తి.వెంకట్ నారాయణ యాదవ్.రాష్ట్ర కోఆర్డినేటర్ కొంగ వీరస్వామి. తదితరులు



పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కొండా లక్ష్మణ్ బాబూజీ జయంతి వేడుకలు

- నివాళులర్పించిన సర్పంచ్ కాశగోని వెంకటయ్య
- వేడుకల్లో పాల్గొన్న పద్మశాలి సంఘం నాయకులు,

దేవరకొండ నియోజకవర్గం ట్రైనెట్‌న్యూస్,సెప్టెంబరు27

గోడకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని మాల్ వెంకటేశ్వర్ నగర్ ఉడిపి హోటల్ ఆవరణలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ మలిదశ ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాబూజీ జయంతి వేడుకలను పద్మశాలి సంఘం నాయకులు అత్యంత ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి గోడకొండ్ల గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాబూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా



నివాళులర్పించారు. అనంతరం స్థానికులకు పండ్ల పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, బహుజనుల హక్కుల కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాబూజీ అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు మరియు స్థానికులు అంకం శ్రీనివాస్, చిట్టిపోలు వెంకటేష్, జేల్లా జగదీశ్వర్, గణేష్, ఆర్కపల్లి కృష్ణయ్య, కుక్కుడాల వినీత్, శ్రీను, గనగోని అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్సేన్‌సాగర్ తీరాన 35 వేల మందితో 'పింక్ పవర్ రన్ 3.0'

## రొమ్ము క్యాన్సర్‌పై అవగాహనకు కదలిన రన్నర్స్

-నెక్లెస్‌రోడ్డుపై పరుగుల పండగ.. మహిళల ఆరోగ్యం, ముందస్తు గుర్తింపుపై చైతన్యం
-21కే హాఫ్ మారథాన్‌కు పలు దేశాల నుంచి రన్నర్లు.. రూ.75 లక్షల నగదు బహుమతులు
-ప్రముఖులు, క్రీడాకారులు, సినీ తారలతో ఉత్సాహభరితంగా మూడో ఎడిషన్

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27:

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన.. ముందస్తు గుర్తింపు ప్రాధాన్యంపై చైతన్యం.. మహిళల ఆరోగ్య సంరక్షణ, సాధికారతకు మద్దతుగా హైదరాబాద్ పరుగులు తీసింది. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్), సుధా రెడ్డి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన పింక్ పవర్ రన్ 3.0' కు ఆదివారం అపూర్వ స్పందన లభించింది. హుస్సేన్‌సాగర్ తీరంలోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ నుంచి ప్రారంభమైన ఈ మెగా కమ్యూనిటీ రన్‌లో దాదాపు 35 వేల మందికి పైగా పాల్గొన్నారు. తెల్లవారుజామునే నెక్లెస్‌రోడ్ పరిసరాలు రన్నర్లతో కిక్కిరిశాయి. ఆరోగ్యం, ఫిట్‌నెస్, ముందస్తు వైద్య పరీక్షలు, రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం.. హైదరాబాద్‌లో అతిపెద్ద కమ్యూనిటీ ఫిట్‌నెస్ కార్యక్రమాల్లో ఒకటిగా నిలిచింది.

**నాలుగు విభాగాల్లో పరుగులు**

పింక్ పవర్ రన్‌లో నాలుగు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. 21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్, 10 కిలోమీటర్లు, 5 కిలోమీటర్లు, 3 కిలోమీటర్ల పరుగులు నిర్వహించారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అన్ని వయసుల వారు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఐదేళ్ల చిన్నారులతో పాటు 80 ఏళ్లకు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం స్ఫూర్తిని చాటారు.

**అంతర్జాతీయ రన్నర్లతో హాఫ్ మారథాన్**

21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్‌కు అంతర్జాతీయ స్థాయిలో స్పందన లభించింది. అమెరికా, ఇంగ్లాండ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇథియోపియా, ఉగాండా, శ్రీలంక, ఐస్‌లాండ్, టాంజానియా, బోట్స్వానా, కెన్యా, కెనడా తదితర దేశాల నుంచి రన్నర్లు పాల్గొన్నారు. దేశ, విదేశాలకు చెందిన రన్నర్లతో నెక్లెస్‌రోడ్డుపై అంతర్జాతీయ క్రీడా వాతావరణం నెలకొంది.

**ప్రముఖుల జెండా ఊపి ప్రారంభం**

పింక్ పవర్ రన్‌ను తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్, ఎంఈఐఎల్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ పీవీ కృష్ణారెడ్డి, సుధా రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సుధా రెడ్డి, హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్, ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ (ఈవీ ట్రాన్స్) ఉపాధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ తదితరులు జెండా ఊపి ప్రారంభించారు.

సినీ నటుడు సిద్దు జొన్నలగడ్డ, మాజీ ప్రపంచ సుందరి ఓపల్ సుచేత, భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్, నారాయణ గ్రూప్ విద్యాసంస్థల డైరెక్టర్ పునీత్, అవినాష్ గ్రూప్ సంస్థల చైర్మన్ అవినాష్ తదితరులు పాల్గొని రన్నర్లలో ఉత్సాహం నింపారు.

**రమాబాయి రాక.. స్ఫూర్తిదాయక కథ**

పింక్ పవర్ రన్‌లో మహారాష్ట్రకు చెందిన రమాబాయి రణ్‌వీర్ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బీడ్ జిల్లా అంబాజోగైకి చెందిన 47 ఏళ్ల రమాబాయి.. తన పిల్లల చదువుల కోసం గతంలో చెప్పులు లేకుండా ఐదు కిలోమీటర్లు పరుగెత్తి వార్తల్లో నిలిచారు. ఆమె పింక్ పవర్ రన్‌లో పాల్గొనడం ద్వారా మహిళల పట్టుదల, ఆరోగ్యంపై అవగాహన, సామాజిక బాధ్యతకు ప్రతీకగా నిలిచింది.

**విజేతలకు రూ.75 లక్షల బహుమతులు**



వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు నిర్వాహకులు మొత్తం రూ.75 లక్షల విలువైన నగదు బహుమతులు అందించారు. నగదుతోపాటు మెడల్స్, ట్రోఫీలను నిర్వాహకులు, ముఖ్య అతిధులు అందజేశారు. 21కే హాఫ్ మారథాన్ పురుషుల విభాగంలో సునీల్ కుమార్ ప్రథమ స్థానంలో నిలవగా.. మహిళల విభాగంలో సోనమ్ విజేతగా నిలిచారు. 10కే రన్ పురుషుల విభాగంలో హరీష్ షరీన్ తొలి స్థానాన్ని సాధించగా.. మహిళల విభాగంలో వందన పటేల్ విజేతగా నిలిచారు. 5కే రన్ పురుషుల విభాగంలో లవ్ చౌధరి మొదటి స్థానంలో నిలవగా.. మహిళల విభాగంలో అంజలి విజయం సాధించారు.

**ఆరోగ్యంపై చైతన్యం పెరగాలి: సీతక్కమంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ,**

ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. హైదరాబాద్ మొత్తం ఈ కార్యక్రమానికి ఏకమైందని పేర్కొన్నారు. సుధా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పింక్ పవర్ రన్‌లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమన్నారు. సమాజంలో ఆరోగ్యంపై చైతన్యం పెంచేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.

ఆరోగ్యమే నిజమైన సంపద: పీవీ కృష్ణారెడ్డి

ఎంఈఐఎల్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ పీవీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జీవనశైలి వ్యాధులను నివారించేందుకు రోజువారీ వ్యాయామం ఎంతో అవసరమన్నారు. క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. వ్యక్తిగత ఆరోగ్యమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలి నిజమైన సంపద అని పేర్కొన్నారు.

**హైదరాబాద్‌కు ఉత్తమ అనుభవం ఇవ్వాలన్నదే లక్ష్యం**: సుధా రెడ్డి

సుధా రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సుధా రెడ్డి మాట్లాడుతూ.. పింక్ పవర్ రన్ మూడో ఏడాదికి చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్‌లో పెరిగిన తమకు నగరానికి అత్యుత్తమ కార్యక్రమాలను అందించాలన్నదే లక్ష్యమని తెలిపారు. పింక్ పవర్ రన్‌కు తరలివచ్చిన భారీ జనసందోహం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని.. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగిందని చెప్పారు. గణేశ్ నిమజ్జన సందడితోపాటు నగరంలో పింక్ పవర్ రన్ ఉత్సాహం కనిపించిందన్నారు. ఫిట్‌నెస్, ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు. ఇక్కడి నుంచి తీసుకెళ్లే ఆరోగ్య స్ఫూర్తిని కుటుంబం, స్నేహితులు, సమాజంలోకి తీసుకెళ్లాలని కోరారు. పింక్ పవర్ రన్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఒక సెలబ్రిటీనే అని అభివర్ణించారు.

రెండోసారి పాల్గొన్న ఓపల్ సుచేతమాజీ ప్రపంచ సుందరి ఓపల్ సుచేత చువాంగ్‌స్రీ వరుసగా రెండోసారి పింక్ పవర్ రన్‌లో పాల్గొన్నారు. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడం మంచి లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. 10కే, 5కే పరుగులను ప్రారంభించడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. రొమ్ము క్యాన్సర్ అవగాహనపై తాను పనిచేస్తున్నందున ఈ కార్యక్రమం తనకు ప్రత్యేకమైనదని తెలిపారు.

మహిళల సాధికారతకు వేదిక: విజేందర్ సింగ్భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మాట్లాడుతూ.. మహిళలను ఒకచోట చేర్చి వారికి సాధికారత కల్పించే కార్యక్రమంగా పింక్ పవర్ రన్ నిలుస్తోందన్నారు. సుధా రెడ్డి చేపట్టిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని చెప్పారు. అద్భుతమైన వాతావరణం కనిపిస్తోందని.. అందరూ పరుగెత్తుతూ, నిరంతరం శ్రమిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

మంచి కారణం కోసం మంచి కార్యక్రమం: సిద్దుసినీ నటుడు సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ.. పింక్ పవర్ రన్ ఎంతో మంచి కారణం కోసం నిర్వహిస్తున్న కార్యక్రమమన్నారు. ప్రతి ఏడాది సుధా రెడ్డి, పీవీ కృష్ణారెడ్డి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

**రన్నర్లలో ఉత్సాహం నింపిన థమన్ సంగీతం**

ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్. థమన్ నిర్వహించిన ప్రత్యక్ష సంగీత కార్యక్రమం పింక్ పవర్ రన్‌కు మరింత ఉత్సాహాన్ని జోడించింది. రన్ పూర్తిచేసిన రన్నర్లు సంగీత కార్యక్రమాన్ని ఆస్వాదిస్తూ సందడి చేశారు. ప్రముఖులు సైతం రన్నర్లతో సెల్ఫీలు దిగుతూ వారిని అభినందించారు.

10కే పరుగులో లారా విలియమ్స్‌లి

హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్ స్వయంగా 10కే పరుగులో పాల్గొన్నారు. సుధా రెడ్డి, పీవీ కృష్ణారెడ్డి, ఓపల్ సుచేత తదితరులు 5కే, 10కే పరుగుల్లో పాల్గొని రన్నర్లతో కలిసి పరుగులు తీశారు.

ప్రతి ఒక్కరిలోనూ ఆరోగ్య స్ఫూర్తిలి

పింక్ పవర్ రన్ 3.0లో చిన్నారులు, యువత, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, న్యూరోడైవర్జెంట్ వ్యక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంతోపాటు ముందస్తు వైద్య పరీక్షల ప్రాధాన్యాన్ని ప్రజలకు తెలియజేయడంలో ఈ కార్యక్రమం వేదికగా నిలిచింది.

రొమ్ము క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం, ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటి సందేశాలను సమాజంలోని అన్ని వర్గాలకు చేరవేయడమే లక్ష్యంగా పింక్ పవర్ రన్ ఉద్యమాన్ని మరింత విస్తరించేందుకు నిర్వాహకులు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

# భగత్ సింగ్ దేశభక్తుడు మాత్రమే కాదు – గొప్ప హేతువాది





**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు27/ట్రైనెట్ న్యూస్:**
భారతదేశ దాస్య శృంఖలాలను తెంచడానికి నవ్వుతూ ఉరికొయ్యను ముద్దాడిన మహావీరుడు షహీద్ భగత్ సింగ్. సెప్టెంబర్ 28 ఆయన జయంతి. భగత్ సింగ్ అనగానే మనకు ఆయన ధైర్యసాహసాలు, వీరత్వం, అంతులేని దేశభక్తి మాత్రమే గుర్తుకొస్తాయి. కానీ, ఆయన కేవలం ఒక సాయుధ పోరాట యోధుడు మరియు భారత స్వాతంత్ర సమరంలో ప్రముఖ ఉద్యమకారుడు మాత్రమే కాదు... ఆయనలో ఒక గొప్ప మేధావి, సామాజిక తత్వవేత్త, ప్రగతిశీల హేతువాది ఉన్నారని చాలా కొద్దిమందికి మాత్రమే తెలుసు.

గ్రుడ్డి నమ్మకాలపై గర్జన – "నేను ఎందుకు నాస్తికుడిని అయ్యాను అనే పుస్తక రచన:

లాహోర్ జైలులో ఉరిశిక్ష కోసం ఎదురుచూస్తున్న ఆఖరి రోజుల్లో భగత్ సింగ్ రాసిన నేను ఎందుకు నాస్తికుడిని అయ్యాను అనే పుస్తకం ఆయన మేధోమథనానికి, హేతువాద దృక్పథానికి సజీవ సాక్ష్యం. దేవుడు, మతం, కర్మ సిద్ధాంతం పేరుతో ప్రజలను మభ్యపెట్టి, అణచివేతను సహించేలా చేస్తున్న వ్యవస్థను ఆయన తీవ్రంగా వ్యతిరేకించాడు. ఒక దేశం స్వేచ్ఛ వాయువులు పీల్చుకోవాలంటే కేవలం వలస పాలకుల నుంచి విముక్తి లభిస్తే సరిపోదని, మతం, మూఢనమ్మకాల మానసిక బానిసత్వం నుంచి కూడా ప్రజలకు విముక్తి కలగాలని ఆయన బలంగా నమ్మాడు.

ప్రశ్నించడమే ప్రగతికి మూలం: పాత నమ్మకాలను గ్రుడ్డిగా అంగీకరించడం మానసిక బానిసత్వం. విమర్శనాత్మక ఆలోచన , ప్రశ్నించే తత్వం లేని సమాజం ఎప్పటికీ అభివృద్ధి చెందదు" అని భగత్ సింగ్ స్పష్టం చేశాడు. ఎవరైనా ఒక విషయాన్ని చెబితే, అది తరతరాలుగా వస్తున్న ఆచారమైనా సరే, దానిని తర్కంతో విశ్లేషించిన తర్వాతే అంగీకరించాలని ఆయన యువతకు పిలుపునిచ్చాడు.

నేటి సమాజానికి భగత్ సింగ్ స్ఫూర్తి: శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచం అంతరిక్షాన్ని జయిస్తున్న ఈ రోజుల్లో కూడా, మన సమాజం ఇంకా కుల, మత జాడ్యాల్లో, మూఢనమ్మకాల చీకట్లలో మగ్గుతుండటం బాధాకరం. బాబాలు, దొంగ స్వాములు, జ్యోతిష్యం, వాస్తు, చేతబడుల పేరుతో అమాయక ప్రజలు మోసపోతూనే ఉన్నారు. గ్రహణాల పేరుతో భయాలు, పిల్లి ఎదురైతే అపశకునం లాంటి అర్థం లేని నమ్మకాలు ఇంకా ప్రజల మెదళ్లను తొలిచేస్తున్నాయి.ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో భగత్ సింగ్ హేతువాద భావజాలం నేటి యువతకు అత్యంత ఆవశ్యకం. యువత కేవలం ఆయన చిత్రాన్ని తమ టీ-షర్టులపై వేసుకుంటే సరిపోదు, ఆయన ప్రగతిశీల ఆలోచనలను మెదడులో నింపుకోవాలి.మూఢనమ్మకాల నిర్మూలన సంఘం తరపున యువతకు నేను చేసే విజ్ఞప్తి ఒక్కటే.. ప్రతి విషయాన్ని శాస్త్రీయ కోణంలో చూడండి. సమాజంలో వేళ్లూనుకుపోయిన అశాస్త్రీయ విధానాలను సాహసోపేతంగా ప్రశ్నించండి. సైంటిఫిక్ టెంపర్ (శాస్త్రీయ దృక్పథం) అలవర్చుకున్న నాడే భగత్ సింగ్ కలలు కన్న నిజమైన నవసమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. జోహార్ భగత్ సింగ్!మూడ నమ్మకాల నిర్మూలన సంఘం తెలంగాణ రాష్ట్ర యూత్ జాయింట్ సెక్రెటరీ గుర్రాల నాగరాజు.

# విద్యతోపాటు విలువలు నేర్పాలి
## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

**-127 పాఠశాలల కరెస్పాండెంట్లు, ఉపాధ్యాయులకు సత్కారం**
**-ముఖ్య అతిదులుగా విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి**







**యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు 27/ట్రైనెట్ న్యూస్:**
విద్యార్థులకు పాఠ్యాంశాలతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత, దేశభక్తిని నేర్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. భువనగిరిలోని సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో ట్రస్మా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పాలకూర్ల వెంకటేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు ఆధ్వర్యంలో ఆదివారం గురుపూజోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు సరస్వతీదేవి విగ్రహానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 127 పాఠశాలల ప్రతినిధులకు సన్మానం జిల్లాలోని 17 మండలాలకు చెందిన 127 పాఠశాలల కరస్పాండెంట్లు, ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి మెమొంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక బోధనా పద్ధతులను అవలంబించాలని, విద్యార్థుల్లో సృజనాత్మకత, ప్రశ్నించే తత్వం, నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరమన్నారు. బడ్జెట్ పాఠశాలల కరస్పాండెంట్ల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, ట్రస్మా గౌరవ అధ్యక్షులు మెరుగు మధు, గాదె సోమిరెడ్డి, జిల్లా కోశాధికారి వంగూరి పాండు, గౌరవ సలహాదారు మిర్యాల దుర్గప్రసాద్, పట్టణ అధ్యక్షుడు కాటా చిన్నప్ప, ప్రధాన కార్యదర్శి యాదయ్య, రంగారావు, భాగ్యలక్ష్మి, మంజుల, అఖిల తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 1 మధ్యాహ్నం నుండి పింఛన్ల పంపిణీ జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ

**గుంటూరు,సెప్టెంబరు 27/ట్రైనెట్ న్యూస్:**
జిల్లాలో అక్టోబర్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ అక్టోబర్ 1వ తేదీ మధ్యాహ్నం నుండి జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ బ్యాంకు ఉద్యోగుల సమ్మె కారణంగా, అక్టోబర్ 1వ తేదీ ఉదయం బ్యాంకుల నుండి నగదు తీసి (విత్ డ్రా), అదే రోజు మధ్యాహ్నం నుండి పంపిణీ చేస్తారన్నారు. అక్టోబర్ 1వ తేదీన పింఛను తీసుకోలేని వారికి అక్టోబర్ 3వ తేదీన అందజేస్తారని చెప్పారు. ఎస్.జీ.ఎస్.డబ్ల్యూ, ఇతర ప్రభుత్వ సిబ్బంది ద్వారా లబ్ధిదారుల ఇళ్ల వద్దనే పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకుల నుండి నగదు పొందడం, సిబ్బందిని మ్యాపింగ్ చేయడం, పంపిణీ సక్రమంగా, సాఫీగా జరుగుటకు సరైన పర్యవేక్షణ, కార్యాచరణ తయారు చేసి సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



# ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న వారికి ఆహార పొట్లాల పంపిణీ కార్యక్రమం









**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,27**
.నగరంలోని రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతులు మరియు ఆకలితో ఉన్న నిరుపేదలను గుర్తించి వారికి ఆహారం అందించాము. ఆహార పంపిణీ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు రణధీర్ గౌడ్, అగస్య తదితరులు పాల్గొన్నారు.
వై. సంజీవ కుమార్‌ఫౌండర్ & ప్రెసిడెంట్‌స్కై ఫౌండేషన్

# వచ్చే ఏడాది గిన్నిస్ రికార్డు సాధించేలా బతుకమ్మ వేడుకలు
## ఈ ఏడాది తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాల్లో, విదేశాల్లో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తాం

**-తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవితలి**
**-రాష్ట్ర కమిటీ, పలు జిల్లాల కమిటీలు, వివిధ దేశాలకు తెలంగాణ జాగృతి అధ్యక్షుల నియామకం**
**-తెలంగాణ జాగృతి బతుకమ్మ సంబురాలు పోస్టర్, బతుకమ్మ పాటలు సీడీ ఆవిష్కరణ**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:**
వచ్చే ఏడాది గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించేలా బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తామని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షులు, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత తెలిపారు. ఆదివారం బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు పోస్టర్, తెలంగాణ జాగృతి రూపొందించిన బతుకమ్మ పాటల సీడీని ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రభుత్వాలు గిన్నిస్ రికార్డు సాధించేలా బతుకమ్మ వేడుకలు నిర్వహించేందుకు ప్రయత్నించినా అవి సఫలం కాలేదన్నారు. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో, విదేశాల్లో జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. వచ్చే ఏడాది బతుకమ్మ ఔన్నత్యాన్ని చాటేలా రెండున్నర లక్షల మందితో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తామని.. ఇందుకోసం గ్రామ గ్రామ బతుకమ్మ కమిటీలు, కోలాటం కమిటీలు వేస్తామన్నారు. బూర్జ్ ఖలీఫాతో సహా ప్రపంచానికి బతుకమ్మ వైభవాన్ని చాటిన స్వచ్ఛంద సంస్థగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ బతుకమ్మ విజయవంతం చేస్తామన్నారు. ఈ ఏడాది జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ సంబురాల్లో తెలంగాణలోని మహిళలంతా పాల్గొనాలని కోరారు. చప్పట్ల పాటలు, సాంప్రదాయ బతుకమ్మ పాటలను భావి తరాలకు అందించేందుకే చప్పట్ల పాటలతో సీడీ రూపొందించామన్నారు.

**గిన్నిస్ రికార్డ్ సాధిస్తాం -- మాధవి**
వచ్చే ఏడాది రెండున్నర లక్షల మందితో బతుకమ్మ నిర్వహించి గిన్నిస్ రికార్డ్ సాధిస్తామని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు మారిపెల్లి మాధవి తెలిపారు. ఈ ఏడాది జాగృతి ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు.. జాగృతి నిర్వహించే బతుకమ్మ వేడుకల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనాలని కోరారు. ఇప్పటికే యూట్యూబ్ లో చప్పట్ల, సాంప్రదాయ బతుకమ్మ పాటలను అప్ లోడ్ చేశామని ఆమె చెప్పారు.

సాంస్కృతిక వికాసం.. మహిళా సాధికారతే తెలంగాణ జాగృతి లక్ష్యంలి
తెలంగాణ ఉద్యమకాలం నుంచి ఈ గడ్డ సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థ ఇక ముందు అంతకన్నా ఉత్సాహంగా పని చేయనుంది. తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత తెలంగాణ రక్షణ సేన పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత జాగృతి రాష్ట్ర అధ్యక్షులుగా మారిపెల్లి మాధవిని నియమించారు. తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థ పూర్తి స్థాయిలో తెలంగాణ సమాజం కోసం చేసేలా సంస్థను మరింత బలోపేతం చేయాలని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత నిర్ణయించారు. సాంస్కృతిక వికాసంతో మహిళా సాధికారత, సమాజంలోని అసమానతలు రూపుమాపేలా జాగృతి మరింత విస్తృతంగా పని చేయనుందని కవిత ప్రకటించారు. ఈ క్రమంలోని రాష్ట్రంలోని పలు జిల్లాలు, వివిధ దేశాలకు కమిటీలను ప్రకటించారు. మిగిలిన జిల్లాల కమిటీలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.

# బీసీ కులగణనపై అక్టోబర్ 8న ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం
## ఓబీసీ కాలం చేర్చే వరకు తక్షణమే జనగణన ప్రక్రియను ఆపివేయాలి

**-ఓబీసీ కాలంపై మాట్లాడని రాజకీయ పార్టీలను వచ్చే ఎన్నికల్లో భూస్థాపితం చేస్తాం**
**-బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి**




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:**
జాతి జనగణనలో ఎస్సీ ఎస్టీ కాలమ్ తోపాటు ఓబీసీ కాలమ్ చేర్చాలని డిమాండ్ చేస్తూ వచ్చేనెల అక్టోబర్ 8వ తేదీన ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ లో జాతీయస్థాయిలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో వెల్లడించారు . బీసీ కులాల లెక్కలు చేపడతామని స్పష్టమైన హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, ఇచ్చిన హామీని నెరవేర్చకుండా బీసీలను మోసం చేస్తుందని, ఈ మోసాన్ని ఎండగట్టి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాల్సిన రాజకీయ పార్టీలు ఓబీసీ కాలమ్ పై మాట్లాడకుండా మౌనం వహిస్తున్నాయని ఆయన ఆరోపించారు. జనగణన పై జాతీయస్థాయిలో అఖిలపక్ష పార్టీలు సామాజిక నిపుణులు మేధావులతో సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వ వైపు నుండి కనీస స్పందన లేదని, అందుకే బీసీ సంఘాలుగా తామే అఖిలపక్ష పార్టీలు సామాజిక నిపుణులు మేధావులతో అక్టోబర్ 8న ఢిల్లీలో సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. బీసీలపై కేంద్ర ప్రభుత్వానికి ప్రధాని నరేంద్ర మోడీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణన ప్రక్రియను ఆపివేయాలని, ఆగస్టు 14వ తేదీన కేంద్ర ప్రభుత్వం 40 ప్రశ్నలతో ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చే వరకు జాతీయస్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

# శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సంఘం భవనంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు27/ట్రైనెట్ న్యూస్:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘ భవనంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం చేనేత కార్మికుల సంక్షేమం కోసం , బీసీ వర్గాల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణం పోయే వరకు పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని వారికి భారత రత్న ఇవ్వాలని వారి జయంతి సందర్భంగా సంఘ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశామని అన్నారు . చేనేత సహకార సంఘాల అభివృద్ధికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి,గ్రామ ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ , మాజీ సర్పంచ్ జెన్నాయికోడే నగేష్ , పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు రచ్చ గోవర్ధన్ , ఉపాధ్యక్షులు గర్దాస్ లింగయ్య , ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్ , డాక్టర్ రచ్చ లేనిన్ , నోముల యాదగిరి , బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ , బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి , చేనేత నాయకులు,కార్మికులు, తదితరులు పాల్గొన్నారు . 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న బీర్ల అయిలయ్య తెలంగాణ ఉద్యమ చరిత్రను, ఉద్యమకారుల పోరాట స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేశారని, తెలంగాణ ప్రజల ఆకాంక్షను ప్రపంచానికి చాటి చెప్పడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది ఉద్యమకారులు తమ జీవితాలను, సమయాన్ని, శక్తిని ధారపోశారని పేర్కొన్నారు. ఉద్యమకారుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ప్రతి ఒక్క ఉద్యమకారుడి సేవలను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమకారులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బీర్ల అయిలయ్య అన్నారు.






# సర్ పేదలు ఇబ్బందులు పడుతున్నారు
# హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ




హైదరాబాద్, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 27:

సర్ ప్రక్రియపై ఏఐఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల దేశంలోని పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డాక్యుమెంట్ల కోసం తిరుగుతూ వారి ఆత్మగౌరవం మంటగలుస్తోందని ఆరోపించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తాను మొదటి నుంచీ సర్ ను వ్యతిరేకిస్తూనే ఉన్నానని ఒవైసీ స్పష్టం చేశారు. సర్ విషయంలో తీసుకున్న నిర్ణయం సరైనది కాదని తాము భావించినప్పటికీ, సుప్రీంకోర్టు దాన్ని సమర్థించిందని గుర్తుచేశారు. అయితే, ఎన్నికల సంఘం తీసుకునే నిర్ణయాలు మెజారిటీ ఓటింగ్ ఆధారంగా జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయాలు ఏ రకమైన మెజారిటీతో తీసుకున్నారో దేశానికి చెప్పాలని డిమాండ్ చేశారు. ఇద్దరు ఎన్నికల కమిషనర్లు భిన్నాభిప్రాయాలు సమర్పించారని, మెజారిటీతో నిర్ణయాలు తీసుకోకపోతే వాటి చట్టబద్ధత ఏమవుతుందని అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు. సర్ కారణంగా దేశంలోని నిరుపేదలు బయటకు చెప్పుకోలేని ఇక్కట్లు పడుతున్నారని అసదుద్దీన్ ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ ధృవీకరణ పత్రాలు, డాకుమెంట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తీవ్రమైన వ్యయప్రయాసలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ భారాన్ని పేదలు ఎలా మోయగలరని, సర్ ను ఎలా ఎదుర్కొంటారో అర్థం కావడం లేదని అన్నారు. తుది సర్ జాబితాలో పేర్లు రాని వారి పరిస్థితి ఏమిటో బీజేపీ ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని అసదుద్దీన్ ఒవైసీ డిమాండ్ చేశారు. జాబితాలో పేర్లు గల్లంతైన వారి పిల్లలు, కుమారులు, కుమార్తెలు, మనుమలు తమ పేర్లను ఎలా నమోదు చేసుకోవాలో వివరించాలన్నారు. ఒకవేళ తల్లిదండ్రులు, తాతామామల పేర్లు జాబితాలో లేకపోతే, వారు ఎవరితో తమ వంశపారంపర్య సంబంధాన్ని సరిపోల్చుకోవాలని కేంద్రాన్ని ఒవైసీ నిలదీశారు.

## 28న చేపట్టనున్న నిరసన ర్యాలీని విజయవంతం చేయండి :
## - ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్



హైదరాబాద్,ట్రినెట్ న్యూస్, సెప్టెంబరు 27

కేంద్ర ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ ఈ నెల 28న హైదరా బాద్ లో నిర్వహించ తలపెట్టిన భారీ నిరసన ర్యాలీని విజయ వంతం చేయాలని ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడారు. తె లంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహే ష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్ర మంలో తెలంగాణ ప్రదేశ్ మహి ళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబె ల్లి స్వర్ణక్క ఆదేశాలతో నిర్వహిం చనున్న ఈ ఆందోళన కార్యక్రమా నికి మహిళా కాంగ్రెస్ నాయకు రాళ్లు భారీ సంఖ్యలో పాల్గొని కా ర్యక్రమాన్ని విజయవంతం చేయ వలసిందిగా వారు కోరారు. ఏఐ సీసీ, ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ఆదేశాల మేరకు ఈ నెల 28వ తేదీ సోమవారం ఉదయం 10.30 గంటలకు ట్యాంక్ బండ్ --లిబర్టీ వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ర్యా లీ ప్రారంభమై రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం వరకు కొనసాగుతుందని ఆమె తెలిపా రు. అనంతరం ఎన్నికల సంఘం తీరుకు నిరసనగా దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించ నునట్లు తెలిపారు. ఈ కార్యక్ర మానికి మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యద ర్శులు, కార్యదర్శులు, జిల్లాలోని అన్ని డివిజన్లకు చెందిన మహి ళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

## అవయవ దానంతో ఆదర్శంగా నిలిచిన దీప్తి రెడ్డి



హైదరాబాద్, ,ట్రినెట్ న్యూస్ 26-9-2026:

వ్యాపారవేత్త మడుగుల దీప్తి రెడ్డి రెండు రోజుల క్రితం తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా, వైద్యులు తాజాగా ఆమెను బ్రెయిన్ డెడ్‌గా ప్రకటించారు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు అవయవ దానానికి సమ్మతి తెలపడంతో, విరాట్ ఫౌండేషన్ సహకారంతో జీవన్‌దాన్ ద్వారా అవసరమైన అధికారిక ప్రక్రియను వైద్యులు చేపట్టారు.దీప్తి రెడ్డి 2026 జూన్ 18న అవయవ దానానికి ప్రతిజ్ఞ చేసిన సందర్భంగా తీసిన చిత్రాన్ని విరాట్ ఫౌండేషన్ అధ్యక్షుడు యష్ వీరగోని పంచుకున్నారు.

తీవ్రమైన దుఃఖ సమయంలోనూ దీప్తి రెడ్డి ఆకాంక్షను గౌరవిస్తూ అవయవ దానానికి ముందుకొచ్చిన కుటుంబ సభ్యుల నిర్ణయం ఎంతో గొప్పదని ఆయన పేర్కొన్నారు.

“ఒక కుటుంబానికి ఇది తీరని లోటు. కానీ మరికొంతమంది జీవితాల్లో వెలుగునింపే నిర్ణయానికి ముందుకొచ్చిన దీప్తి రెడ్డి కుటుంబ సభ్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం. అవయవ దానం ద్వారా ఇతరులకు జీవితం అందించడం సమాజానికి గొప్ప సందేశం” అని యష్ వీరగోని తెలిపారు.

అవయవ దానంపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాలని, మరెందరో ఈ గొప్ప కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విరాట్ ఫౌండేషన్ కోరింది.

## జేపల్లి ఫార్మర్ అడ్వైజర్ కమిటీ సభ్యురాలిగా కవిత నియామకం



ట్రినెట్ న్యూస్, నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 27 :

రైతుల సమస్యల పరిష్కారానికి, వ్యవ సాయ రంగ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని చారకొండ మండలం జేపల్లి గ్రామపంచాయతీ ఫార్మర్ అడ్వైజర్ కమి టీ సభ్యురాలు కొర్రావత్ కవిత తెలిపా రు. నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మం డలం జేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ని నెమలిగుట్ట తాండకు చెందిన కొర్రావ త్ కవిత ఇటీవల జేపల్లి ఫార్మర్ అడ్వైజ ర్ కమిటీ సభ్యురాలుగా నియమితుల య్యారు. ఈ సందర్భంగా ఆదివారం కొర్రావత్ కవిత మాట్లాడుతూ..తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను ని జాయితీగా నిర్వర్తిస్తూ కమిటీ లక్ష్యాల సాధనకు కృషి చేస్తానని కవిత తెలిపా రు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పార్టీ పెద్దలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. తనకు లభించిన పదవి బాధ్యత ను మరింత పెంచిందని, అప్పగించిన బాధ్య తలను సమర్థవంతంగా నిర్వ ర్తిస్తానని ఆమె పేర్కొన్నారు.

## ఘనంగా గుర్రం జాషువా జయంతి







,ట్రినెట్ న్యూస్, సెప్టెంబరు 27

గ్రామీణ హృదయాల్లో కొలువైన కవికోకిల గుర్రం జాషువా అందరికీ ఆదర్శప్రాయుడని నెల్లూరు నగర మేయర్ దేవరకొండ సుజాత పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నెల్లూరు లోని మినీ టౌనుహాలు నందు గుర్రం జాషువా జయంతి సందర్భంగా కవిసమ్మేళనం, గుర్రం జాషువా స్మారక పురస్కార ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. పురస్కార గ్రహీతలు నాగారెడ్డి విజయ నిర్మల, మీసాల వజ్రమ్మ, ఎమ్. రఘునాథ్ రెడ్డి, కాదంబరి కృష్ణ ప్రసాద్, కువ్వారపు నాగేశ్వరరావు, ఇసనాక దయాకర్ రెడ్డి, డాక్టర్ కుడారి తిరుపాలు, దిండుపాటి జితేంద్ర, దొడ్డోజు విజయ నిర్మల, పాశం కోటేశ్వరమ్మ లను ఘనంగా అవార్డుతో సత్కరించారు. ఈకార్యక్రమంలో షేక్ రియాజ్ భాష, అందే శ్రీనివాసులు, కె.మురళీమోహన్ రాజు, డాక్టర్ చీదరాల చెన్నయ్య, రవి గోగులపల్లి, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మేము ఓట్లను చోరీ చేయం.. ప్రజల మనసులను గెలుచుకుంటాం”
## ఎన్నికల్లో ఓడిపోతే ఈవీఎంలు, రాజ్యాంగ వ్యవస్థలపై బురదజల్లడం కాంగ్రెస్ నైజం: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




హైదరాబాద్, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 27:

మిస్టర్ రాహుల్ గాంధీ.. భారతీయ జనతా పార్టీ ఎన్నడూ ఓట్లను చోరీ చేయదు. దేశ ప్రజల మనసులను గెలుచుకుంటుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో గెలిస్తే తమ ఘనతగా చెప్పుకోవడం, ఓడిపోతే ఈవీఎంలు, ఎన్నికల సంఘంపై నిందలు వేయడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు, ద్వంద్వ వైఖరికి నిదర్శనం అని కేంద్రమంత్రి అన్నారు.

ప్రజలు ఛీత్కరించుకుంటున్నా కాంగ్రెస్ వైఖరిలో మార్పు రావడం లేదని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. తొలుత భాగ్యనగరంలో గణేష్ నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తయినందుకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితికి, పోలీస్, మున్సిపల్ సిబ్బందికి, ప్రభుత్వ యంత్రాంగానికి, సహకరించిన నగర ప్రజలకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఎన్నికల సంఘం, రాజ్యాంగ వ్యవస్థలపై రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నిరాధార ఆరోపణలను కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం చాలా బాగా పనిచేసినట్లు, కేరళలో కాంగ్రెస్ సీనియర్ నేత చెప్పినట్లు సర్ ద్వారా దొంగ ఓట్లను తొలగిస్తే ఈసీ మంచిదైనట్లు ప్రచారం చేసుకున్నారని గుర్తుచేశారు. అదే ఇతర రాష్ట్రాల్లో బీజేపీ గెలిస్తే మాత్రం ఈవీఎంలు, ఎన్నికల సంఘం తప్పున్నట్లు మాట్లాడటం వారి రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌ది కాదని, రాహుల్ గాంధీని ప్రధాని చేయాల్సిన బాధ్యత ఈవీఎంలది కాదని స్పష్టం చేశారు. రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్‌కు ఏమాత్రం లేదని ఆయన పేర్కొన్నారు. 1975లో దేశంలో ఎమర్జెన్సీ విధించి, పత్రికా స్వేచ్ఛను హరించి, పౌర హక్కులను కాలరాసి, ప్రతిపక్ష నేతలను జైళ్లలో పెట్టి చీకటి రాజ్యాన్ని నడిపిన చరిత్ర కాంగ్రెస్‌దని నిలదీశారు. 2009లో తమ మాట వినడం లేదని ఏకంగా రాజ్యాంగబద్ధ ఎన్నికల కమిషనర్లను తొలగించాలని రాష్ట్రపతికి సిఫారసు చేసిన చరిత్రను గుర్తుచేశారు. ప్రస్తుతం తెలంగాణలో ప్రజాస్వామ్యబద్ధంగా ఇందిరా పార్క్ వద్ద ధర్నాలు చేయాలన్నా కోర్టులకు వెళ్లి అనుమతులు తెచ్చుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఉందని, అలాంటి వారు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. మరోవైపు తెలంగాణ ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాలకు వెళ్లి “సోనియా గాంధీ కుటుంబం కోసం ప్రాణాలు అర్పిస్తా” అనడం సిగ్గుచేటని, ప్రజల సమస్యలను గాలికొదిలేసి గాంధీ కుటుంబ సేవలోనే గడుపుతున్నారని ఆక్షేపించారు. దేశ ప్రయోజనాల కోసం పని చేస్తున్న రాజ్యాంగ, భద్రతా వ్యవస్థలను నిర్వీర్యం చేయడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుందని మండిపడ్డారు. “రాహుల్ గాంధీ ఏ ఒక్క వ్యవస్థనూ వదిలిపెట్టడం లేదు. ఆర్మీ చీఫ్, ఎయిర్‌ఫోర్స్, సర్జికల్ స్ట్రైక్స్, ఎన్ఎస్ఏ అజిత్ దోవల్, లోక్‌సభ స్పీకర్, సీజేఐ, ఈడీ, సీబీఐ, ఇంటెలిజెన్స్ బ్యూరో, మీడియా హౌస్‌లతో పాటు చివరకు పార్లమెంట్, జీఎస్టీ వ్యవస్థలపై కూడా అనుమానాలు వ్యక్తం చేస్తూ విషప్రచారం చేస్తున్నారు. విదేశీ వేదికల మీద దేశ ప్రతిష్టను దిగజార్చేలా మాట్లాడటం ఆయన రాజకీయ అవగాహనారాహిత్యానికి నిదర్శనం” అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. “ఈ దేశాన్ని మా కుటుంబం మాత్రమే పాలించాలి, తమ తాత, నానమ్మ, తండ్రి ప్రధానులయ్యారు కాబట్టి నేనే ప్రధాని కావాలనే రాచరికపు భావజాలం, అహంకారం రాహుల్ గాంధీ మాటల్లో స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ప్రజల మధ్యే ఉంటూ సుపరిపాలన అందిస్తోందని తెలిపారు. దేశంలో పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పన, ఉచిత రేషన్, రహదారులు, ఎయిర్‌పోర్టులు, మహిళా సంఘాలకు ప్రోత్సాహం వంటి ఎన్నో పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చామని పేర్కొన్నారు. గత 11-12 ఏళ్ల పాలనలో మోదీ ప్రభుత్వంపై ఒక్కటంటే ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదని, గత యూపీఏ పాలన అంతా కుంభకోణాల మయంగా సాగిందని ఎద్దేవా చేశారు. స్థిరమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. అందుకే బీజేపీని పదే పదే ఆశీర్వదిస్తున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు.

# నానోమెడిసిన్‌తో వైద్యరంగంలో సరికొత్త విప్లవం
## వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా మరింత ఖచ్చితమైన చికిత్స

**210 పరిశోధన ప్రాజెక్టులకు రూ.174 కోట్ల కేంద్ర సహాయం**
**ఓరల్ ఇన్సులిన్ నానోపార్టికల్స్ నుంచి రొమ్ము క్యాన్సర్ నానోబాట్స్ వరకు పరిశోధనలు**
**కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్**




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27 (trinet NEWS):

భవిష్యత్తులో ప్రెసిషన్ మెడిసిన్, వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన ఆరోగ్య సంరక్షణలో నానోమెడిసిన్ కీలక పాత్ర పోషించనుందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. భారతదేశంలో జరుగుతున్న స్వదేశీ పరిశోధనలకు ప్రపంచస్థాయిలో విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన వరల్డ్ కాంగ్రెస్ ఆన్ నానోమెడిసిన్--2026 ప్రారంభోత్సవంలోఆయనప్రసంగించారు.నానోమీట ర్ స్థాయిలో పనిచేసే నానోమెడిసిన్ వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు దోహదపడుతుందని చెప్పారు. భవిష్యత్తులో రోగుల జన్యు నిర్మాణం, జీవనశైలి, ఆహారపు అలవాట్లు, పర్యావరణ పరిస్థితుల ఆధారంగా వ్యక్తిగత చికిత్స అందించే విధానం మరింత విస్తరిస్తుందని వివరించారు.

దేశంలోనానోమెడిసిన్పరిశోధనలనుప్రోత్సహించేంద ుకు బయోటెక్నాలజీ విభాగం (DBT) 210 పరిశోధన, అభివృద్ధి ప్రాజెక్టులకు రూ.174 కోట్ల ఆర్థిక సహాయం అందిస్తోందని మంత్రి వెల్లడించారు. టార్గెటెడ్ డ్రగ్ డెలివరీ, క్యాన్సర్ నానోమెడిసిన్, అంటువ్యాధులు, వ్యాక్సిన్ డెలివరీ, నానో డయాగ్నస్టిక్స్, ఇమేజింగ్, రీజెనరేటివ్ మెడిసిన్, గాయాల చికిత్స తదితర రంగాల్లో పరిశోధనలు కొనసాగుతున్నాయని తెలిపారు.

ముఖ్యంగా నోటి ద్వారా తీసుకునే ఇన్సులిన్ నానోపార్టికల్స్, రొమ్ము క్యాన్సర్ చికిత్సకు నానోబాట్స్, ప్రెసిషన్ నానో ఇంజెక్షన్, టార్గెటెడ్ బ్రెస్ట్ క్యాన్సర్ నానోమెడిసిన్ వంటి పరిశోధనలు భారత నానోమెడిసిన్ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు.కృత్రిమ మేధ (AI), నానోటెక్నాలజీ వంటి ఆధునిక సాంకేతికతలు వైద్యరంగంలో కొత్త అవకాశాలను తెరుస్తున్నప్పటికీ, వైద్యుల క్లినికల్ అనుభవానికి అవి ప్రత్యామ్నాయం కాకూడదని జితేంద్ర సింగ్ సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం వైద్యుల నిర్ణయ సామర్థ్యానికి తోడ్పాటుగా ఉండాలన్నారు.

నానోమెడిసిన్ రంగంలో పరిశోధనలతో పాటు స్టార్టప్‌లు, మౌలిక సదుపాయాలు, సాంకేతిక అభివృద్ధి, నియంత్రణ వ్యవస్థలకు కూడా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. ఐదీు, ICMR, జణూజూసంయుక్తంగారూపొందించినమార్గదర్శకాల ద్వారా నానో ఫార్మాస్యూటికల్స్ భద్రత, నాణ్యత, ప్రభావాన్ని అంచనా వేసే నియంత్రణ వ్యవస్థను భారత్ ఏర్పాటు చేసిందని వివరించారు.

ఈ సదస్సులో 2 వేల మందికి పైగా శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొంటున్నారు. నోబెల్ బహుమతి గ్రహీత, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రోజర్ డి. కార్న్‌బర్గ్ మాట్లాడుతూ సరైన చికిత్సను సరైన మోతాదులో, సరైన ప్రదేశానికి, సరైన సమయంలో చేరవేయడంలో నానోమెడిసిన్ కీలకంగా మారనుందని పేర్కొన్నారు.

భారత్‌లో విస్తరిస్తున్న పరిశోధన సామర్థ్యం, ప్రభుత్వ మద్దతు, పరిశ్రమల భాగస్వామ్యంతో భవిష్యత్తు వైద్యరంగానికి అవసరమైన స్వదేశీ నానోమెడిసిన్ పరిష్కారాలను అభివృద్ధి చేసే అవకాశాలు మరింత పెరుగుతున్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

# 28న పశుధన బీమా పోర్టల్ ప్రారంభం
## కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేతుల మీదుగా ఆవిష్కరణ

**తెలుగు సహా 11 ప్రాంతీయ భాషల్లో డిజిటల్ బీమా సేవలుపాలసీల జారీ నుంచి క్లెయిమ్‌ల పరిష్కారం వరకు ఒకే వేదిక**
**పశుపోషకులకు మరింత పారదర్శకంగా, సులభంగా సేవలు**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27 (trinet NEWS):

దేశవ్యాప్తంగా పశుపోషకులకు బీమా సేవలను మరింత సులభంగా, పారదర్శకంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం లిపశుధన బీమా పోర్టల్ (Livestock Insurance Portal)ను సెప్టెంబర్ 28న న్యూఢిల్లీలో ప్రారంభించనుంది. కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమలతో పాటు పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్ ఈ పోర్టల్‌ను ప్రారంభించనున్నారు.

కేంద్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమల శాఖ (ణూాఎణ) రూపొందించిన ఈ పోర్టల్ దేశంలో పశుధన బీమా సేవల డిజిటలైజేషన్‌లో కీలక ముందడుగుగా నిలవనుంది.

పశుసంవర్ధక, పాడిపరిశ్రమల శాఖ అమలు చేస్తున్న పశుధన బీమా పథకం కింద బీమా చేసిన పశువులకు సంబంధించిన సేవలను ఒకే డిజిటల్ వేదికపై అందించనున్నారు. బీమా పాలసీల జారీ, క్లెయిమ్‌ల ప్రాసెసింగ్, పర్యవేక్షణ, నివేదికల నిర్వహణ తదితర ప్రక్రియలను ఈ పోర్టల్ ద్వారా సులభతరం చేయనున్నారు.

**11 ప్రాంతీయ భాషల్లో సేవలు**

పశుపోషకులకు మరింత చేరువయ్యేలా హిందీ, ఇంగ్లీష్‌తో పాటు 11 ప్రాంతీయ భాషల్లో ఈ పోర్టల్ అందుబాటులోకి రానుంది. రైతులు తమకు పరిచయమైన భాషలోనే బీమాకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడంతో పాటు సేవలను పొందేందుకు ఇది ఉపయోగపడనుంది.

పశుధన బీమా సేవల్లో పారదర్శకత, సామర్థ్యం, సులభతరమైన అందుబాటును పెంచడంతో పాటు సాంకేతిక ఆధారిత సేవలను విస్తరించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. పశువులకు ఎదురయ్యే నష్టాల నుంచి పశుపోషకులకు ఆర్థిక రక్షణ కల్పించడం ద్వారా వారి జీవనోపాధికి భరోసా కల్పించేందుకు ఈ వ్యవస్థ దోహదపడనుంది.

అలాగే బీమా కార్యక్రమాల అమలులో వివిధ విభాగాల మధ్య మెరుగైన సమన్వయం, రియల్ టైమ్ పర్యవేక్షణ, డేటా ఆధారిత నిర్వహణకు ఈ పోర్టల్ అవకాశం కల్పించనుంది. తద్వారా దేశవ్యాప్తంగా పశుధన బీమా సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు వీలవుతుందని అధికారులు పేర్కొన్నారు.

పశుధన బీమా ప్రక్రియలను సరళీకరించడం, సంస్థాగత సామర్థ్యాన్ని పెంచడం, సాంకేతిక ఆధారిత సేవలను పశుపోషకులకు మరింత చేరువ చేయడంలో ఈ పోర్టల్ కీలక ముందడుగుగా నిలవనుంది.

## సూరి & నివిన్ పులె నటించిన సంచారి అక్టోబర్ 1న గ్రాండ్ రిలీజ్ !!!





లనివిన్ పౌలీ, సూరి, అంజలి ప్రధాన పాత్రల్లో నటించిన తమిళ సినిమాను తెలుగులో 'సంచారి' పేరుతో డబ్ చేసి రిలీజ్ చేయనున్నారు.సంచారి సినిమాను కలర్స్ అండ్ క్లాప్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ఎం.సుబ్బారెడ్డి ఈ సినిమాను తెలుగులో గ్రాండ్ గా అక్టోబర్ 1న విడుదల చేస్తున్నారు.
ఇటీవల విడుదలైన ఈ సినిమా ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది, ఇటీవల విడుదలైన మందాడి సినిమాతో సక్సెస్ సాధించిన సూరి అలాగే బెతలహెమ్ కుటుంబ యూనిట్ సినిమాతో సంచలన విజయం సాధించిన నివీన్ పులె ఈ సినిమాలో నటించడం విశేషం రొమాంటిక్ సైకాలాజికల్ థ్రిల్లర్ నేపధ్యం లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది తమిళ్ లో తంగ మీన్కల్, తారమణి, పెరంబు వంటి హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించిన రామ్ ఈ సినిమాను డైరెక్ట్ చేశాడు, యువన్ శంకర్ రాజా ఈ సినిమాకు సంగీతం అందించారు.

## ..."స్వేచ్ఛ" ... మంచిదా చెడ్డదా.....

**ట్రైనెట్ న్యూస్ శశిమోహన కాంతి కిరణం.**



కొన్నిచోట్ల స్వేచ్ఛ అన్నది వ్యతిరేకమైన ఫలితాలను కూడా ఇస్తుంది. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఏది మంచి, ఏది చెడు అన్న విషయం మీద బాగా ఆలోచిస్తారు. పరిస్థితులను బట్టి వారి పిల్లలు ఏం చదవాలో నిర్ణయిస్తారు. "ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరినట్లు"తెలిసి తెలియని వయసులో ఉండే విద్యార్థికి కొన్ని విషయాలు ముందుగా తెలియాలి. ముందు తాను చదవగలనా లేనా అన్నది ఆలోచించాలి. కేవలం ఇష్టముంటే మాత్రం చాలదు. తానేంటో తన కెపాసిటీ ఎంతో తెలుసుకొని దాని ప్రకారం తను చదవబోయేదాన్ని నిర్ణయించుకోవాలి. యువతకు సాధారణంగా ఉడుకు రక్తం. ప్రతి దానికి ఆవేశం పనికిరాదు. వయసు ధైర్యం మాత్రమే ఉంటే సరిపోదు. యుక్తాయుక్త విచక్షణా జ్ఞానం కూడా కావాలి.ఆ జ్ఞానం అనుభవంతో కూడా వస్తుంది. దానికి పెద్దవారి ఇంగితం కూడా కావాలి. అందుకనే అన్ని నిర్ణయాలు తామే స్వతంత్రంగా తీసుకోకుండా పెద్దవారితో కూడా ఆలోచించి అప్పుడు నిర్ణయం తీసుకోవాలి. ఎటువంటి హద్దులు లేనప్పుడు ఒక్కోసారి యువత వ్యసనాలకు బానిసై ,తప్పుడు మార్గాల్లో ప్రయాణం చేసే అవకాశం కూడా ఉంటుంది.

స్వేచ్ఛ అనేది ఎంత మంచిదో హద్దులు లేకపోతే ప్రమాదకరంగా మారే అవకాశం కూడా ఉంటుంది. సమాజంలో ప్రతి వ్యక్తి నా ఇష్టం వచ్చినట్లు నేను ఉంటాను అంటే వ్యవస్థ చిన్నాభిన్నమవుతుంది. వ్యక్తిగత క్రమశిక్షణ లోపిస్తుంది. వారి విపరీత ధోరణి సామాజిక శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడే పరిస్థితులకు దారితీస్తుంది.

అంతేకాదు స్వేచ్ఛగా వ్యవహరించాలి అనే వ్యక్తికి అతివాగుడు ధోరణి ఉంటే ,కులపరమైన ,మతపరమైన ఘర్షణలకు కూడా రెచ్చిపోయి దారి తీసే అవకాశం కూడా ఉంటుంది. నా ఇష్టం వచ్చినట్లు నేనుంటాను అనే ధోరణి పెరిగితే ట్రాఫిక్ రూల్స్ ఉండవు, ప్రమాదాలు పెరుగుతాయి. అదుపు ఆజ్ఞలు లేని స్వేచ్ఛ సమాజాన్ని అడవిలో మారుస్తుంది. బలహీనులను బలవంతులు హింసించే అవకాశం ఇస్తుంది చట్టం న్యాయం అన్నవి మచ్చుకైనా కానరావు.

స్వేచ్ఛను మనం పరిమితంగానే వాడుకోవాలి. కోరికలను కూడా పరిమితం చేసుకోవటం అనేది చాలా ముఖ్యం. అంతేకాదు ప్రతిదానికి మన చుట్టూ ఉన్న వాటిపై ఆధారపడటం కూడా సరైనది కాదు. మన ప్రతి చర్యకు నిర్ణయానికి బాధ్యత కూడా వహించాల్సి ఉంటుంది. అంతేకాదు అహంకారం ఈర్ష్య అన్న వాటిని అధిగమించటం కూడా అవసరం.

అందుకే స్వేచ్ఛ కావాలి కానీ దానికి హద్దులు కూడా కావాలి. మితిమించిన స్వేచ్ఛ పనికిరాదు.

శుభోదయం ...శశిబాల

## ఉద్యమకారుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం: ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





**యాదాద్రి భువనగిరి జిల్లా, సెప్టెంబరు27/ట్రైనెట్ న్యూస్:**
యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న బీర్ల అయిలయ్య తెలంగాణ ఉద్యమ చరిత్రను, ఉద్యమకారుల పోరాట స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేశారని, తెలంగాణ ప్రజల ఆకాంక్షను ప్రపంచానికి చాటి చెప్పడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది ఉద్యమకారులు తమ జీవితాలను, సమయాన్ని, శక్తిని ధారపోశారని పేర్కొన్నారు. ఉద్యమకారుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ప్రతి ఒక్క ఉద్యమకారుడి సేవలను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమకారులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బీర్ల అయిలయ్య అన్నారు.

## శుద్ధీకరణ' ప్రక్రియఎస్సీ, ఎస్టీ సమాజానికి అవమానకరం-ఎంపీ మల్లు రవి



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:**
ఆగస్టు 8న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిర్వహించిన సభ తర్వాత రామ్ సేన సభ్యులు చేసిన ఈ 'శుద్ధీకరణ' ప్రక్రియ కేవలం ఖర్గే కి మాత్రమే కాకుండా, మొత్తం ఎస్సీ/ఎస్టీ సమాజానికి ఇది అవమానకరం అని ఎంపీ మల్లు రవి అన్నారు. ఉత్తరాఖండ్ లోని బీజేపీ ప్రభుత్వం మొదట ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ (FIR) నమోదు చేయడానికి నిరాకరించింది. కాంగ్రెస్ ఎంపీలు న్యూఢిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ ముందు నిరసన ప్రదర్శన చేసిన తర్వాతే హల్ద్వానీ పోలీసులు ఎస్సీ/ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేశారని తెలిపారు. ఈ వివక్షకు బీజేపీ మద్దతు ఇస్తుంది. అందుకే ఈ ఘటనను ఉత్తరాఖండ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బహిరంగంగా సమర్థించారు. ప్రజల మధ్య కులాల ప్రాతిపదికన విభేదాలు సృష్టించేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. ఇంత పెద్ద వివక్షా పూరిత ఘటన జరిగినప్పటికీ ప్రధానమంత్రి, కేంద్ర హోంమంత్రి, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఈ ఉదంతాన్ని ఖండించలేదని ఎంపీ వాపోయారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా దేశంలో ఇంకా కుల వివక్ష కొనసాగితే, కేంద్ర ప్రభుత్వం చెప్తున్న 'వికసిత్ భారత్ 2047' కల సాధించలేమని ఎంపీ మల్లు రవి అన్నారు.

## ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పి



**గుంటూరు, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:**
తెనాలి మండలం బుర్రిపాలెంలో అక్టోబర్ 4వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్న నేపథ్యంలో పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ లతో కలిసి జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ ఆదివారం పరిశీలించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0 పథకంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి బుర్రిపాలెంలో ప్రారంభించనున్నారు. 3డీ సాంకేతికతతో ఇళ్లను బుర్రిపాలెం గ్రామంలో నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఏర్పాట్లు పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు.

## స్టార్ ప్రొడ్యూసర్ ఏఎం రత్నం అతిథిగా ఘనంగా శ్రీ నందు "కాసు" మూవీ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27:**
యంగ్ టాలెంటెడ్ హీరో శ్రీ నందు నటిస్తున్న కొత్త సినిమా "కాసు". ఈ చిత్రంలో ఇందుకుమార్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమాను ఎ.కె.ఆర్. డ్రీమ్ పిక్చర్స్ ఎల్ఎల్ పీ బ్యానర్ పై ఇందు కుమార్, నరేంద్ర కొండ నిర్మిస్తున్నారు. పి.ఎస్. హర్షవర్ధన్ దర్శకత్వం వహిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. స్టార్ ప్రొడ్యూసర్ ఏఎం రత్నం అతిథిగా శనివారం సాయంత్రం హైదరాబాద్ లో "కాసు" సినిమా గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో



వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్ అఖిల్ మాట్లాడుతూ – ఈ సినిమాలో వీఎఫ్ఎక్స్ ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. దురాశ, నీతి వంటి అంశాలతో కథ సాగుతుంది. ఈ చిత్రానికి వర్క్ చేసే క్రమంలో ప్రొడ్యూసర్స్ నుంచి పూర్తి సహకారం లభించింది. ఈ సినిమాలో వీఎఫ్ఎక్స్ మిమ్మల్ని బాగా ఆకట్టుకుంటాయి. అన్నారు.

ఎడిటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ – ఇది నాకు ఎడిటర్ గా ఫస్ట్ మూవీ. ఈ కథ మొత్తం చదివాను. చాలా మంచి స్టోరీతో సినిమా చేస్తున్నారు. ఈ మూవీ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉంది. అన్నారు

మ్యూజిక్ డైరెక్టర్ ప్రశాంత్ ఆర్ విహారి మాట్లాడుతూ – తెలుగు సినిమాను మరింత ముందుకు తీసుకెళ్లే చిత్రమిది. ఇలాంటి మంచి చిత్రానికి మ్యూజిక్ పరంగా ఎంత కాంట్రిబ్యూట్ చేయాలో అంత నా ద్వారా చేశాను. నందుతో నేను వర్క్ చేస్తున్న రెండో చిత్రమిది. ఈ సినిమా టీమ్ అందరికీ మంచి పేరు తీసుకొస్తుంది. అన్నారు.

ప్రొడ్యూసర్ నరేంద్ర కొండ మాట్లాడుతూ – ఈ చిత్రంలో ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీ చూపిస్తున్నాం. ప్రేమలో ఉన్న ఒక జంట మధ్య డబ్బు విషయంలో దురాశ అనేది మొదలైతే ఆ రిలేషన్ కు, వారి ప్రేమకు ఎలాంటి ఇబ్బందులు వస్తాయి అనేది మా మూవీలో ఆద్యంతం ఆసక్తికరంగా తెరకెక్కించారు మా డైరెక్టర్ హర్షవర్ధన్. ఆశ, దురాశ, ప్రేమ, డబ్బు పట్ల వ్యామోహం..ఇలాంటి హ్యూమన్ ఎమోషన్స్ అన్నీ కలిస్తే చివరకు కథ ఎలాంటి మలుపులు తిరుగుతుంది అనేది ఈ కాసు చిత్ర నేపథ్యం. కథలోని అంశాలన్నీ ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా మా మూవీలో ఉంటాయి. నందు, ఇందుకుమార్ చాలా బాగా నటించారు. ప్రశాంత్ మ్యూజిక్ మా సినిమాకు ఆకర్షణగా నిలుస్తుంది. అన్నారు.

డైరెక్టర్ పి.ఎస్.హర్షవర్ధన్ మాట్లాడుతూ – ఈ రోజు మా మూవీ ఈవెంట్ కు అతిథిగా వచ్చిన ఎఎం రత్నం గారికి థ్యాంక్స్. ఆయనకు నేను పెద్ద అభిమానిని. మా ప్రొడ్యూసర్స్ నరేంద్ర గారు, ఇందు గారి సపోర్ట్ తో ఈ సినిమా చేస్తున్నాం. ఈ సినిమా కార్డ్ లో పిక్చర్‌శపైత్యం అని వేసుకున్నాను. కథ రాస్తున్నప్పుడే అలా అనిపించింది. హిల్ స్టేషన్ బ్యాక్ డ్రాప్ లో సాగే బ్యూటిఫుల్ లవ్ స్టోరీ ఇది. ఈ సినిమా నుంచి మరిన్ని అప్డేట్స్ ఇస్తాం. ఒక్కో క్యారెక్టర్ కు ఒక్కో గ్లింప్స్ రిలీజ్ చేయాలనుకుంటున్నాం. కాసు మూవీ వరల్డ్ లోకి మీరంతా వస్తారని నమ్ముతున్నాం. ఈ కథ రాశాక నేను కలిసిన ఒకే ఒక్క హీరో నందు. ఆయన కథ మూడు గంటలు విని చాలా బాగుందని చెప్పారు. నా ఫస్ట్ మూవీ హీరో కాబట్టి నందును మర్చిపోలేను. నాకు సపోర్ట్ గా నిలబడి ప్యాషనేట్ గా వర్క్ చేసిన టీమ్ అందరికీ థ్యాంక్స్. అన్నారు.

అతిథిగా వచ్చిన ప్రొడ్యూసర్ ఏఎం రత్నం మాట్లాడుతూ – ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాం. గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్ చూస్తుంటే సక్సెస్ మీట్ లా అనిపిస్తోంది. సినిమా మేకింగ్ లో మీరు సంతృప్తి చెందేవరకు రాజీ పడొద్దు. నేను నా మొదటి సినిమా కర్తవ్యం నిర్మిస్తున్నప్పుడు ఆ మూవీ క్లైమాక్స్ షూట్ చేశాక నాకు సంతృప్తి కలగలేదు. ఒక పోలీస్ ఆఫీసర్ నేరస్తులను అరెస్ట్ చేసింది అంతేనా, ఇంకా ఏదో చెప్పాలి సొసైటికి అని మళ్లీ రైటర్స్ ను పట్టుకుని క్లైమాక్స్ చేయించి, షూట్ చేశాం. ఆ సినిమా జాతీయ స్థాయిలో పెద్ద విజయం సాధించింది. నా కెరీర్ లో చిన్న చిత్రంగా మొదలుపెట్టింది 7జి బృందావన్ కాలనీ. ఆ సినిమా గురించి నాకు ఇప్పటికీ ఫోన్స్ వస్తుంటాయి. అదొక కల్ట్, ఎపిక్ మూవీ. ఆ సినిమా సీక్వెల్ ఇప్పుడు చేస్తున్నాం. నేను పెద్ద పెద్ద చిత్రాలు నిర్మించాను. ఏ సినిమా చేసినా మొదటి చిత్రంలా భావించి నిర్మిస్తా. మీరూ అలాగే చేయాలని సలహా ఇస్తున్నా. సినిమా బాగా వచ్చింది అనుకోకుండా బాగా వచ్చేదాకా చేయండి. అన్నారు.

హీరోయిన్, ప్రొడ్యూసర్ ఇందుకుమార్ మాట్లాడుతూ – మా కాసు మూవీ ఎలా ఉంటుంది, మీ కాసులకు ఎంత న్యాయం చేస్తుంది అనేది ముందు ముందు తెలుసుకుంటారు. ఒక పల్లెటూరి నుంచి వచ్చిన అమ్మాయిని నేను. సొసైటీ గురించి ఏమీ తెలియదు. యాంకరింగ్ తో మొదలుపెట్టి ఈ రోజు నిర్మాతగా, హీరోయిన్ గా మీ ముందుకు వస్తున్నా. నేను ఏది చేసినా సంతోషించేది మా నాన్నగారు. ఆయన పేరు మీదే మా మూవీ బ్యానర్ పెట్టుకున్నాను. యాంకరింగ్ కాదు ఇంకా ఏదో చేయాలనే తపనలో ఉన్నప్పుడు హర్షవర్ధన్ ఒక స్టోరీ చెప్పాడు. ఈ కథ ఎంత బాగా నచ్చిందంటే వెంటనే ఏమీ ఆలోచించకుండా బ్యానర్ లాంఛ్ చేశాము. మా ప్రొడ్యూసర్ నరేంద్ర కొండ గారు నాకు ఆ వెంకటేశ్వరస్వామి అని భావిస్తా. నందు బలమైన స్టోరీస్ ఎంచుకుంటాడని అంటారు. కానీ కాసు స్టోరీనే ఆయనను ఎంచుకుంది. ఈ కథలో మరో హీరో ఉంది. అదే మాన్ స్టర్. దాన్ని బాగా చూపించేందుకు ప్రయత్నించాడు మా వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్ అఖిల్. మా కాసు నుంచి ఏ అప్డేట్ వచ్చినా మిమ్మల్ని బాగా ఆకట్టుకుంటుంది. అన్నారు.

హీరో శ్రీ నందు మాట్లాడుతూ – నాపై నమ్మకం ఉంచి ఈ చిత్రంలో జై అనే క్యారెక్టర్ ఇచ్చినందుకు మా డైరెక్టర్ హర్షవర్ధన్ కు థ్యాంక్స్ చెబుతున్నా. కాసు లాంటి ప్రపంచంలో నన్ను జై గా చూసినందుకు హ్యాపీగా ఉంది. దండోర, సైక్ సిద్ధార్థ తర్వాత నేను చేస్తున్న చిత్రమిది. నా కెరీర్ లో చేస్తున్న బిగ్ బడ్జెట్ మూవీ ఇది. మా ప్రొడ్యూసర్స్ ఈ సినిమాను టెక్నికల్ గా బ్రిలియంట్ గా రూపొందించడానికి ప్రయత్నిస్తున్నారు. సినిమా క్వాలిటీ మీద ఖర్చు చేస్తున్న మా ప్రొడ్యూసర్స్ కు థ్యాంక్స్ చెబుతున్నా. డబ్బు సంపాదించడం చేతగాని వాళ్లే డబ్బుతో సంతోషాన్ని కొనలేం అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ లు చేస్తుంటారు. డబ్బు మనకు కావాలి. మన వాళ్ల అవసరాలకు కావాలి. అంతే గానీ మనం జబ్బు పడేంతగా డబ్బు కోసం ఆరాటపడొద్దు. మన వాళ్లకు ఏదైనా వస్తే చూసుకునేంత ఉండాలి. డబ్బు జబ్బు కింద మారితే ఏమవుతుంది అనేదే ఈ కాసు సినిమా. ఈ సినిమా ఎంటర్ టైన్ చేస్తూనే సైకలాజికల్ గా మనకొక మంచి మెసేజ్ ఇస్తుంది. ఈ కథ విన్నాక ఈ స్టోరీలోని దురాశ అనే పాయింట్ నన్ను రెండు రోజులు వెంటాడింది. కథ విన్నాక నా దృక్పథంలోనూ మార్పులు వచ్చాయి. ఇదే ఎక్స్పీరియన్స్ ఆడియెన్స్ కు కూడా వస్తుందని అనుకుంటున్నా. వివిధ భాషల్లోని టాప్ యాక్టర్స్ మా మూవీలో ఉన్నారు. మా మూవీ మీ అందరికీ నచ్చుతుందని గట్టిగా నమ్ముతున్నాం. అన్నారు.

నటీనటులు – శ్రీ నందు, ఇందు కుమార్, తదితరులు

టెక్నీషియన్స్
---------------------
ప్రొడక్షన్ డిజైన్ – నరహరి వర్మ
కాస్ట్యూమ్ డిజైనర్ – రోజా భాస్కర్
యాక్షన్ మాస్టర్ – రాజేశ్ లంకా
కొరియోగ్రాఫర్ – జె.డి.
ఎడిటర్ – శ్రీనివాస్ బాయినబోయిన
డీవోపీ – శ్యామ్ కె నాయుడు
మ్యూజిక్ – ప్రశాంత్ ఆర్ విహారి
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – రూపేష్ మామిళ్లపల్లి
ప్రొడ్యూసర్స్ – ఇందు కుమార్, నరేంద్ర కొండ
స్క్రిప్ట్, డైరెక్షన్ – పి.ఎస్.హర్షవర్ధన్
డిజిటల్ మార్కెటింగ్ – వారే మీడియా
పీఆర్ఓ– సురేష్ (ఎస్ కే మీడియా)

## పల్లెర్ల మిశ్రమ చేనేత సహకార సంఘం సర్వసభ్య సమావేశం

### పద్మశాలి జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు





**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు27/ట్రైనెట్ న్యూస్:**
యాదాద్రిభువనగిరిజిల్లాఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో పల్లెర్ల మిశ్రమ చేనేత సహకార సంఘ భవనంలో సర్వసభ్య సమావేశం సంఘ అధ్యక్షులు పొడుగు వెంకటేశం అధ్యక్షతన నిర్వహించారు . పల్లెర్ల మిశ్రమ చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం సంఘ భవన ఆవరణలో సహకార పతాకాన్ని ఆవిష్కరించారు . పద్మశాలి జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . అనంతరం సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభించారు . చేనేత సంఘ సభ్యులు వారి సమస్యలను మహాసభ దృష్టికి తీసుకొని వచ్చారు . ఈ సందర్భంగా చేనేత సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం మాట్లాడుతూ ఐకమత్యంతో మన సంఘాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు . ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల సహకారంతో అర్హులైన ప్రతి చేనేత కార్మికునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పాలక వర్గ సభ్యుల సహకారంతో కృషి చేస్తానని అన్నారు . ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి భారత రత్న ఇవ్వాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు . సమావేశం అనంతరం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా చేనేత సహకార సంఘం పాలక వర్గ సభ్యులు సంఘ ఆవరణలో శ్రమదానం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు కందగట్ల వెంకటేశం , కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ , కోశాధికారి సాయిని పురుషోత్తం , సంఘం డైరెక్టర్లు వట్నాల వెంకటేష్ , జంజీరాల సోమయ్య , గుర్రం మల్లేష్ , ఏలూరి ధనలక్ష్మి వెంకటేశ్వర్లు , రాపోలు శ్వేత వెంకటేష్ , మాజీ అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ , మాజీ ఎంపీటీసీ సభ్యులు కస్తూరి ప్రభాకర్ , మాజీ ఉపాధ్యక్షులు సాయిని అశోక్ , మాజీ డైరెక్టర్లు గుర్రం వాసుదేవ్ , రాపోలు స్వామి , చేనేత నాయకులు ఏలే విశ్వనాథం , గుర్రం నర్సయ్య , గుర్రం నారాయణ , సాయిని వెంకటేష్ , కందగట్ల వెంకయ్య , గుర్రం సంతోష్ , పొడుగు సత్యనారాయణ , గుర్రం సురేష్ , గుర్రం భిక్షపతి , గుర్రం చైతన్య , ఏలూరి లక్ష్మయ్య , కస్తూరి సంజీవ , కస్తూరి సత్యనారాయణ , సాయిని సురేష్ , అకౌంటెంట్ వళ్ళందాస్ రమేష్, తదితరులు పాల్గొన్నారు .

## ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలిచిలకలూరిపేట అర్బన్ సీఐ పి. రమేష్




**చిలకలూరిపేట ,సెప్టెంబరు27/ట్రైనెట్ న్యూస్:**
పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ అదహళ్లి ఆదేశాల మేరకు చిలకలూరిపేట పట్టణంలో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు అర్బన్ సీఐ పి. రమేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఎన్.ఆర్.టి సెంటర్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, చౌత్రా సెంటర్, కళామందిర్, క్లాక్ టవర్ సెంటర్ మీదుగా పురుషోత్తపట్నం అడ్డ రోడ్డు వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర సాగింది. ఈ సందర్భంగా సీఐ రమేష్ మీడియాతో మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, కారు నడిపే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. హత్యలు, దాడుల కన్నా రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని, అయినా ప్రజల్లో మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడటం వంటి నిర్లక్ష్యపు చర్యల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. పోలీసులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం, ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక దృష్టి సారించి ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రజలు ఇకనైనా పరిస్థితులను అర్థం చేసుకుని తమ బాధ్యతగా ట్రాఫిక్ రూల్స్ పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని సీఐ రమేష్ విజ్ఞప్తి చేశారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక



## యమునా నదితో ముడిపడిన చరిత్ర, సంప్రదాయాలు.. కళా ప్రదర్శనలు



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 27.2026:**
నదులు కేవలం నీటి వనరులు మాత్రమే కాదు.. భారతీయ జీవన విధానం, చరిత్ర, సంప్రదాయాలు, ఆచారాలతో విడదీయలేని అనుబంధాన్ని కలిగి ఉన్నాయి. ఈ అంశాన్ని ప్రతిబింబించేలా ఇందిరా గాంధీ జాతీయ కళా కేంద్రం ఏడో నదీ ఉత్సవాన్ని సెప్టెంబర్ 24 నుంచి 26 వరకు నిర్వహించింది. ఈ ఏడాది ఉత్సవంలో యమునా నదికి ప్రత్యేక ప్రాధాన్యం కల్పించారు.

'ది ఎటర్నల్ యమునా' ఇతివృత్తంతో నదికి సంబంధించిన చరిత్ర, సాంస్కృతిక జ్ఞాపకాలు, పర్యావరణ అంశాలను వివిధ కార్యక్రమాల ద్వారా పరిచయం చేశారు. ప్రదర్శనలు, వర్క్‌షాప్‌లు, డాక్యుమెంటరీ చిత్రాల ప్రదర్శనతో నదుల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు.

భారతీయ పండుగలు, ఆచారాలు, సంప్రదాయాల్లో నదులకు ఉన్న స్థానాన్ని ఈ ఉత్సవం గుర్తుచేసింది. నదుల పరిరక్షణపై సమాజంలో అవగాహన పెంపొందించడం, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని తిరిగి గుర్తుచేయడం కార్యక్రమ ప్రధాన ఉద్దేశంగా నిలిచింది

## బద్రీనాథ్‌లో దేవభూమి సాంస్కృతిక ఉత్సవంపై చర్చ

### జానపద కళలు, స్థానిక చేతివృత్తులకు వేదిక.. ఆలయ ప్రాంతంలో సంగీత కార్యక్రమాలపై భిన్నాభిప్రాయాలు



**బద్రీనాథ్, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 27.2026:**
సెప్టెంబర్ 2026: ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్‌లో సెప్టెంబర్ 19, 20 తేదీల్లో రెండు రోజుల దేవభూమి సాంస్కృతిక ఉత్సవం నిర్వహించారు. ఉత్తరాఖండ్ జానపద సంస్కృతి, స్థానిక ఉత్పత్తులు, హస్తకళలు, సంప్రదాయ ఆహారాలు, సరిహద్దు ప్రాంత గ్రామాల జీవన విధానాన్ని పరిచయం చేయడం ఈ ఉత్సవ లక్ష్యంగా ప్రకటించారు.

ఆర్మీ ఆపరేషన్ సద్భావన, చమోలీ జిల్లా యంత్రాంగం, ఉత్తరాఖండ్ పర్యాటక శాఖ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. స్థానిక కళలు, సంప్రదాయాలను విస్తృత ప్రజానీకానికి పరిచయం చేయాలనే ఉద్దేశంతో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

అయితే, ఉత్సవంలో జరిగిన కొన్ని సంగీత ప్రదర్శనలు, పెద్ద శబ్దంతో వినిపించిన సంగీతంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. మాజీ కేంద్ర మంత్రి మురళీ మనోహర్ జోషి సహా కొందరు ఆలయ ప్రాంత పవిత్రత, సంప్రదాయాలకు అనుగుణంగా కార్యక్రమాలు ఉండాలని అభిప్రాయపడ్డారు. మరోవైపు, ఈ ఉత్సవాన్ని జానపద సంస్కృతిని ప్రోత్సహించే కార్యక్రమంగా నిర్వాహకులు రూపొందించారు. పవిత్ర క్షేత్రాల్లో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో స్థానిక సంప్రదాయాలు, భక్తుల మనోభావాలు, కళల పరిరక్షణ మధ్య సమతుల్యత అవసరమనే చర్చకు ఈ ఘటన దారితీసింది.

## జానపద సంగీతానికి కొత్త వేదిక.. కళా వారసత్వ పరిరక్షణపై దృష్టి

### మామే ఖాన్ సంగీత ప్రదర్శనతో కళా ఘూట్ ఉత్సవానికి ముందస్తు కార్యక్రమం



**ముంబై, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 27 .2026:**
భారతీయ జానపద సంగీతాన్ని ఆధునిక ప్రేక్షకులకు చేరువ చేయడంతో పాటు చారిత్రక ప్రాంతాల పరిరక్షణకు ప్రజల మద్దతు కూడగట్టే లక్ష్యంతో ముంబైలో ప్రత్యేక సంగీత కార్యక్రమం నిర్వహించారు. కళా ఘూట్ ఆర్ట్స్ ఫెస్టివల్‌కు ముందస్తు కార్యక్రమంగా రాజస్థానీ జానపద గాయకుడు మామే ఖాన్ సంగీత ప్రదర్శన ఏర్పాటు చేశారు.

జంషెడ్ భాభా థియేటర్‌లో జరిగిన ఈ కార్యక్రమం ద్వారా కళా ఘూట్ వారసత్వ ప్రాంత పరిరక్షణకు నిధులు సమీకరించడమే కాకుండా కళలు, సంస్కృతి, పర్యాటకంపై అవగాహన పెంపొందించాలని నిర్వాహకులు భావించారు. ఈ తరహా కార్యక్రమం నాలుగోసారి నిర్వహిస్తున్నట్లు కళా ఘూట్ ఆర్ట్స్ ఫెస్టివల్ నిర్వాహకురాలు బృందా మిల్లర్ వెల్లడించారు.

జానపద సంగీతం ప్రజలను సంప్రదాయాలతో అనుసంధానించే శక్తివంతమైన మాధ్యమమని కళా రంగానికి చెందినవారు పేర్కొంటున్నారు. సంప్రదాయ సంగీతాన్ని కొత్త తరానికి పరిచయం చేయడం, చారిత్రక ప్రాంతాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించడం వంటి లక్ష్యాలతో ఇటువంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.







## 'స్వరనీరాజనం' ఎస్. జానకి, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం స్మృతిలో అపూర్వ సంగీత విభావరి



**హైదరాబాద్,రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ , సెప్టెంబరు 27:**
'నైటింగేల్ ఆఫ్ సౌత్ ఇండియా' ఎస్. జానకి, 'గాన గంధర్వుడు' ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం స్మృతికి స్వరనీరాజనం అర్పిస్తూ.. ప్రముఖ సంస్థ రిషి మ్యూజికల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఏఏఏ స్టూడియోలో 12 గంటలపాటు అద్భుతమైన సంగీత విభావరి నిర్వహించారు. సుమారు 35 మంది ప్రముఖ గాయనీ, గాయకులు పాల్గొని, బాలు--జానకి ఆలపించిన 100కు పైగా అపురూపమైన సినీ గీతాలను ఆలపించి సంగీతాభిమానులను అలరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనా చారి, ప్రముఖ హాస్య నటులు బాబుమోహన్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్, హెచ్ఎండిఏ అధికారి దొనేపూడి చక్రపాణి, ప్రముఖ గాయకుడు త్రినాథరావు, మేడిది వెంకటేశ్వరరావు, దేవులపల్లి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాలు--జానకి ఆలపించిన ఎన్నో వేల గీతాలు శ్రోతల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని, వారు భౌతికంగా మన మధ్య లేకపోయినా వారి మధుర గాన సంపద అజరామరంగా నిలిచిపోతుందని కొనియాడారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ నేపథ్య గాయకులు, హీరో సాందీప్ కు జానకి ఆత్మీయ బంధువు మిత్రా ఈవెంట్స్ నిర్వాహకులు శ్రీ హరే రాముఅతిథుల చేతుల మీదుగా సంగీతాభిమానుల సమక్షంలో ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో వెంకట్ , ఉదయ్ భాస్కర్, వై. సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్ గోర్తి, గోవిందాచార్య పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు అతిథులు రిషి మ్యూజికల్ ఈవెంట్స్ అధినేత్రి అక్కిరాజు యోగితా ప్రభంజన్ ను అభినందించారు.

## తిరుమల బ్రహ్మోత్సవాల్లో భారతీయ కళా వైభవం

**295 కళాబృందాలు.. 7,871 మంది కళాకారులతో సంప్రదాయ కళలకు ఘన వేదిక**







**తిరుమల, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27**
తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మిక శోభతో పాటు భారతీయ కళా వైభవాన్ని చాటిచెప్పాయి. ఉత్సవాల్లో భాగంగా వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు తమ సంప్రదాయ నృత్యాలు, జానపద ప్రదర్శనలతో భక్తులను ఆకట్టుకున్నారు. ఎనిమిది రోజుల వాహన సేవల సందర్భంగా 295 కళాబృందాలకు చెందిన 7,871 మంది కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. భరతనాట్యం, కూచిపూడి, కథక్, మణిపురి, మోహినీయాట్టం, కథకళి వంటి శాస్త్రీయ నృత్యాలతో పాటు పలు జానపద కళారూపాలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గరుడ వాహన సేవతో పాటు హనుమంత, గజ, సూర్యప్రభ, చంద్రప్రభ వాహన సేవల సమయంలోనూ కళా ప్రదర్శనలు భక్తులను అలరించాయి.

దేశంలోని 20 రాష్ట్రాలతో పాటు జర్మనీ, సింగపూర్‌కు చెందిన కళాకారులు కూడా పాల్గొనడం విశేషం. వివిధ ప్రాంతాల కళలు ఒకే వేదికపై ప్రదర్శితమవడంతో భారతీయ సంస్కృతిలోని వైవిధ్యం మరోసారి వెలుగులోకి వచ్చింది. సంప్రదాయ కళలను భావితరాలకు పరిచయం చేయడంలో ఇలాంటి ఉత్సవాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలి

**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
**-పాల్గొన్న మంత్రి వివేక్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్**





**హైదరాబాద్,రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 27 :**
ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం రవీంద్రభారతిలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ పద్మశాలి కో– ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ అధ్యక్షతన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111 జయంతి వేడుకల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే అనిల్ లు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ప్రజా పాలనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బీసీ సామాజిక వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని , దానికి తగ్గట్టుగా మన బీసీ వర్గాలను ఒకటే తాటిపై ఉండి మనకు కావాల్సిన లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. మళ్లీ వచ్చే ఎన్నికల్లో పద్మశాలి కమ్యూనిటీ తరఫున ఐదుగురు ఎమ్మెల్యే లను సాధించుకొని మేము అందరం కలిసికట్టుగా ఉన్నామని నిరూపించాలని

అని మంత్రి పొన్నం అన్నారు. ఐదుగు, బలహీన వర్గాలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి బాపూజీ చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, బీసీల అందరికీ రోల్ మోడల్ కొండా లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు . ప్రస్తుతం బీసీ మూమెంట్ ను ముందుకు తీసుకెళ్ళడానికి .. మంత్రి పొన్నం, మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో బీసీల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి తెలంగాణ ఉద్యమం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన త్యాగాలు, పోరాటాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేసి, నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన బీసీలు, అణగారిన వర్గాల హక్కుల కోసం కూడా నిరంతరం పోరాడారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వయస్సును సైతం లెక్కచేయకుండా బాపూజీ ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు . తెలంగాణ సాధన కోసం ప్రజలు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చేవారని గుర్తుచేశారు. 92 సంవత్సరాల వయస్సులోనూ సమస్యలపై న్యాయపోరాటం కొనసాగించారని ఆయన పట్టుదల, ధైర్యం అందరికీ ఆదర్శమన్నారు. బీసీల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని, తమ హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడాలని పిలుపునిచ్చారు. బీసీలందరూ ఒకే వేదికపైకి వచ్చి ఐక్యంగా ఉద్యమిస్తే తమ సత్తాను నిరూపించుకోవచ్చునని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విద్యార్థుల కోసం హాస్టల్ ఏర్పాటు చేసి సేవలందించారని, ఆయన సేవా స్ఫూర్తిని నేటి తరాలు కొనసాగించాలన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును ఒక యూనివర్సిటీకి, హాస్పిటల్ కి ప్రభుత్వం పేరు పెట్టిందని ఆయన ఈ గుర్తు చేశారు. కార్యక్రమంలో హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ దూడెం వెంకటరమణ, హ్యాండ్లూమ్ వైస్ చైర్మన్ జక్కని అనిత, కార్పొరేషన్ ,మెట్టు సాయి కుమార్ , బీసీ సంఘం నేత జాజుల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గుంజ రేణుక నారాయణ, కమర్తపు మురళి, అవ్వారి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136